



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
బుధవారం 05 నవంబర్ 2025


# వైఎస్ఆర్ కడప


పేజీలు - 08


## పులివెందులలో అగ్ని ప్రమాదం

# 12 లక్షలు ఆస్తి నష్టం

**షార్ట్ సర్క్యూట్‌తో సోపాల దుకాణం దగ్ధం**



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని బైపాస్ రోడ్‌లో నాగేంద్రకు చెందిన సోపాల దుకాణం మంగళవారం షార్ట్ సర్క్యూట్ కావడంతో దుకాణంలో మంటలు చెలరేగాయి. ఈ మంటలను చూసిన ప్రక్కన దుకాణదారులు వెంటనే ఫైర్ సిబ్బందికి విషయాన్ని తెలిపారు. ఫైర్ సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేశారు. అప్పటికే దుకాణంలో ఉన్న సోపాకు సంబంధించిన సామాగ్రి పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. దీంతో నాగేంద్ర దాదాపు 12 లక్షల పైన ఆస్తి నష్టం జరిగినట్లు తెలిపారు. వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

## కూటమి ప్రభుత్వం కక్ష్య సాధింపు..

# చర్యలు తగవు




2లో




# 90 శాతం ఫుల్

కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా జిల్లాలోని అన్ని ప్రధాన రిజర్వాయర్లు జలకళను సంతరించుకున్నాయి. 90 శాతం నీటితో నీటికుండలను తలపిస్తున్నాయి. జిల్లాలోని మొత్తం 13 ప్రాజెక్టుల జలాశయాల్లో నీటి నిలువ సామర్థ్యం 82.255 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల కారణంగా అన్ని రిజర్వాయర్లలో కలిపి ప్రస్తుతం మంగళవారం నాటికి 74.5 టీఎంసీల వరద నీరు నిల్వ ఉంది. జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మంగళవారం నేరుగా గండికోట జలాశయాన్ని పరిశీలించి భద్రతా, నీటినిలువపై అధికారులతో చర్చించారు.


2లో


## రిజర్వాయర్లలో కళకళ..

- 13 ప్రాజెక్టుల నీటి సామర్థ్యం 82.255 టీఎంసీలు
- ప్రస్తుతం 74.5 టీఎంసీల నీరు నిల్వ
- ప్రాజెక్టుల భద్రతపై అధికారులతో ఆరా తీసిన కలెక్టర్
- మొదలైన చెరువులు నింపే క్రతువు..

## గండికోట రిజర్వాయర్‌ను పరిశీలించిన

# కలెక్టర్, ఎమ్మెల్యే



## నేడు పుష్పగిరిలో కార్తీక..

# పౌర్ణమి వైభవం..




8లో


## రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా

# చేయడం భావ్యమా?

- కోడలికి బుద్ధి చెప్పి, అత్త తెడ్డు నాకినట్లు సామేత
- ఇప్పటికైనా అప్పు చేయడం మానుకోవాలి
- కాంగ్రెస్ సీనియర్ నేత డా.ఎన్.తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** రాజధాని పేరుతో రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేయడం భావ్యమా? అని కాంగ్రెస్ సీనియర్ నేత డా.నర్రెడ్డి తులసిరెడ్డి, సిఎం చంద్రబాబుని ప్రశ్నించారు. విభజన చట్టం సెక్షన్ 94, సబ్ సెక్షన్ 3 ప్రకారం రాజధానికీ సంబంధించి రాజ్ భవన్, సచివాలయం, హైకోర్టు, శాసన సభ, శాసనమండలి భవనాలు, మిగతా మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ రూపంలో ఆర్థిక సాయం చేయాలన్నారు. అయితే గడిచిన 11 ఏళ్ల మోడీ పాలనలో పిల్లికి భిక్షం వేసినట్లు కేవలం రూ.15 వందల కోట్లు మాత్రమే ఇచ్చిందన్నారు. ఆ గ్రాంట్


..మిగతా 2పేజీలో


## ఉరుసు ఉత్సవాల ఏర్పాట్లను

# పరిశీలించిన ఎమ్మెల్యే మాధవి




2లో

## ఉరుసు ఉత్సవాల ఏర్పాటను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవి

**కడప రూరల్, మేజర్‌న్యూస్:** నగరంలో నేటి నుండి జరగనున్న అమీన్ పీర్ దర్గా (పెద్ద దర్గా) ఉరుసు ఉత్సవాల ఏర్పాట్లను ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, టిడిపి పోలీసుల సభ్యుల శ్రీనివాస రెడ్డి మంగళవారం భద్రత, ప్రజా సౌకర్యాలు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి, ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉరుసు ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రద్దీ, ట్రాఫిక్, ఆరోగ్య పరిరక్షణ చర్యలు, భద్రత ఏర్పాట్లను విభాగాల వారీ గా సమన్వయం చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## వ్యవసాయ మార్కెటింగ్ శాఖ రైతు బజారు కేంద్రాన్ని పరిశీలించిన రితీష్‌రెడ్డి



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన రైతు బజార్ కేంద్రాలను మంగళవారం బద్వేల్ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ.చంద్రమోహన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ గోపవరం తహసి ల్దార్ త్రిభువన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి మరియు మార్కెట్ సెక్రటరీ మురళి బద్వేల్ మార్కెట్ యార్డులో నూతనంగా నిర్మించిన రైతు బజార్ కేంద్రాలను పరిశీలించారు. బద్వేల్ మార్కెట్ యార్డ్ నందు నూతనంగా నిర్మించిన రైతు బజార్ పనులను పరిశీలించారు. రైతులు తమ పంటను అమ్ముకునే విధంగా షాపులను ఏర్పాటు చేయడం సంతోషదాయకమని అదేవిధంగా మార్కెట్ యార్డ్ లోపల చికెన్ మరియు మటన్ షాపులు ఏర్పాటు విషయమై సాధ్యసాధ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు సింగసాని బుజ్జి. అయ్యప్ప స్వామి సిటీ కేబుల్ నెట్వర్క్ ఎండి రాగి మాను ప్రతాప్ కుమార్. టిడిపి బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి. కలసపాడు సీనియర్ నాయకుడు రంతు భాష. శేఖర్ రెడ్డి. రెవెన్యూ మార్కెట్ గిడ్డంగుల శాఖ సిబ్బంది మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేయడం భావ్యమా?

(మొదటి పేజీ తరువాయి)

నిధులు తెప్పించడంలో చంద్రబాబు, జగన్ ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని మండిపడ్డారు. రాజధాని నిర్మాణానికి చంద్రబాబు నైతృత్వంలోని కూటమి ప్రభుత్వం రూ.31 వేల కోట్లు అప్పు చేసిందన్నారు. ఇది చాలక మరో రూ. 32.5 వేల కోట్లు అప్పు చేసేందుకు సిద్ధమైందన్నారు. రాజధాని అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్ట్ అని సిఎం చంద్రబాబు అనేక సందర్భాల్లో చెప్పారన్నారు. ప్రస్తుతం మాత్రం అప్పు చేస్తున్నారని ఆరోపించారు. గత వైకాపా ప్రభుత్వం శక్తికీ మించి అప్పులు చేసి, రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసిందని, మేము అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయమని టిడిపి, కూటమి పార్టీలు ప్రజలకు చెప్పారన్నారు. కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకిందన సామెత గుర్తుకు వస్తుందన్నారు. ఇప్పటికైనా అప్పులు చేయడం మానుకొని, కేంద్ర ప్రభుత్వ సాయం, సెల్ఫ్ ఫైనాన్సింగ్ విధానంతో రాజధానిని పూర్తి చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమర్నాథరెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, నాగరాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలను సందర్శించిన కలెక్టర్, ఎమ్మెల్యేలు



**ముద్దనూరు మేజర్‌న్యూస్:** ముద్దనూరు మండలం లోని శెట్టివారి పల్లె, కోడి కాండ్ల పల్లె గ్రామాలను జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ , జమ్మల మడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డిలు సందర్శించారు. తెలుగుదేశం పార్టీ జమ్మ లమడుగు నియోజకవర్గ ఇన్చార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి ఈ గ్రామాల సందర్శన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆయా గ్రామస్తులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు తమ గ్రామాల సమస్య లను పరిష్కరించాలని కలెక్టర్‌కు మనవి చేయడం జరిగింది. కార్యక్ర మంలో, ఆర్డీవో సాయిశ్రీ, అధికారులు,ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# 90 శాతం ఫుల్!

(మొదటి పేజీ తరువాయి)

తెలుగుగంగ ప్రాజెక్టు పరిధిలోని ఎస్ఆర్-1 పూర్తి కెపాసిటీ 2.134 టీఎంసీలు కాగా ప్రస్తుతం 1.866 టీఎంసీల నీరు నిల్వ ఉంది. అదేవిధంగా ఎస్ఆర్-2 పరిధిలో 2.447 టీఎంసీ కెపాసిటీ కాగా 1.649 టీఎంసీ, బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ నీటి నిల్వ సామర్థ్యం 17.735 టీఎంసీలు కాగా ప్రస్తుతం 16.753 టిఎంసిల నిల్వ ఉంది. ఇక జిల్లాలోని ప్రధాన జలాశయం గండికోట రిజర్వాయర్ లో 26.85 టీఎంసీల నీటి నిలువ సామర్థ్యం కాగా.. ప్రస్తుత నీటి నిల్వ 26.535 టీఎంసీలు ఉంది. అంటే ప్రాజెక్టు సామర్థ్యంలో 98.82 శాతం నీరు నిల్వ ఉంది. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (సీబీఆర్) నీటి నిల్వ సామర్థ్యం 10.229 టీఎంసీలు కాగా ప్రస్తుతం 9.168 టీఎంసీల నీరు ఉంది. మైలవరం రిజర్వాయర్లో 6.5 టిఎంసిల నీటి సామర్థ్యం నిలువ సామర్థ్యం కాగా ప్రస్తుతం 6.143 టీఎంసీలు నీరు నిల్వ ఉంది. ఈ ప్రాజెక్టు కూడా 94.51 శాతం నీరు నిల్వతో తొణికిసలాడుతోంది. లోయర్ సగిలేరు పూర్తి సామర్థ్యం 0.169 టీఎంసీలు కాగా ప్రస్తుతం 0.08 టీఎంసీల నీరుంది. బుగ్గవంక ప్రాజెక్టులో 0.506 టీఎంసీల పూర్తి సామర్థ్యం కాగా ప్రస్తుతం 0.454 టీఎంసీలు, వెలుగల్లు ప్రాజెక్టులో 4.64 టీఎంసీల సామర్థ్యానికి గాను 4.056 టీఎంసీల నీరు చేరింది. పింఛా ప్రాజెక్టులో 0.327 టీఎంసీలకు గాను 0.306 టీఎంసీల నీరుంది. అదేవిధంగా పైడిపాలెం రిజర్వాయర్ నీటి సామర్థ్యం 6 టీఎంసీలు కాగా ప్రస్తుతం 5.144 టిఎంసిలు నిల్వ ఉంది. జీఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు పరిధిలోని వామికొండ రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం 1.658 టీఎంసీ కాగా, ప్రస్తుతం 1.353 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఇక సర్వరాయ సాగర్ పూర్తి కెపాసిటీ 3.06 టీఎంసీలు కాగా 0.994 టీఎంసీల నీరుంది. ఇలా 13 ప్రాజెక్టులకు సంబంధించి సరాసరి 90.57 శాతం నీటి నిల్వతో జలకళ ఉట్టిపడుతోంది.

కాగా, జిల్లాలో ప్రస్తుతం ఉన్న ఈ నీటి నిల్వలు కాపాడుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనల మేరకు భవిష్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆయా జలాశయాల పరిధిలోని చెరువులను నింపే పనిలో ఇరిగేషన్ ఇంజినీరింగ్ అధికారులు నిమగ్నమయ్యారు. అన్ని రిజర్వాయర్లలో నీటిమట్టం పుష్కలంగా ఉన్నందున అధికంగా వరద నీరు వచ్చి చేరినా.. దిగువ ప్రాంతాలకు నదులు, కాల్వల ద్వారా విడుదల చేసే నియంత్రణ ప్రక్రియలో ఇరిగేషన్ అధికారులు వున్నారు. రిజర్వాయర్ల ద్వారా దిగువకు వదిలే వరద నీటితో ఆయకట్టు ప్రాంత ప్రజలకు గానీ, పంట పొలాలకు గానీ ఎలాంటి నష్టం వాటిల్లే అవకాశాలు లేకుండా ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా వున్నారు. దీనిపై కలెక్టర్ ఇప్పటికే ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. ప్రాజెక్టుల భద్రతతో పాటు నీటిని సంరక్షించుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.

## గండికోటను రిజర్వాయర్‌ను పరిశీలించిన కలెక్టర్

**కొండాపురం - మేజర్‌న్యూస్**



భారీ వర్షాలు, వరదలతో నిండుకుండాల నీటితో కళకళలాడుతున్న గండికోట రిజర్వాయర్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సి.ఆదినారాయణ రెడ్డితో కలిసి మంగళవారం పరిశీలించారు. రిజర్వాయర్ లోకి పెన్నానీరు వచ్చే టన్నెల్ ద్వారాన్ని, పరిసర ప్రాంతాలను ఆయన క్షుణంగా పరిశీలించారు. నీటి మట్టం, ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు, రిజర్వాయర్, బ్యాక్ వాటర్, ముంపు గ్రామాలు, ఆర్అండ్ఆర్ పెండింగ్ గ్రామాలు, అక్కడి సౌకర్యాలు తదితర అన్ని అంశాలపై ఎమ్మెల్యే, ఇరిగేషన్ అధికారులతో చర్చించారు.

కాగా, జమ్మలమడుగు నియోజకవర్గ పర్యటనలో భాగంగా.. కలెక్టర్ కొండాపురం మండలం తాళ్లప్రొద్దుటూరు ఆర్అండ్ఆర్ కాలనీని పరిశీలించారు. తాళ్లప్రొద్దుటూరు ఆర్అండ్ఆర్ కాలనీలోని పోలీస్ స్టేషన్ ను ఇంకో ప్రాంతంలో ఏర్పాటు చేసి .. పోలీస్ స్టేషన్ పరిధిలోని 80 సెంట్ల ఖాళీ స్థలంలో నిర్వాసిత కుటుంబాలకు ఇళ్లను కేటాయించాలని తాళ్లప్రొద్దుటూరుకు చెందిన గండికోట నిర్వాసిత ప్రజలు, స్థానిక నాయకులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. అనంతరం ముద్దనూరు మండల పరిధిలోని గండికోట నిర్వాసిత గ్రామాలు కోడిగండ్లపల్లె, శెట్టివారిపల్లెలను ఎమ్మెల్యేతో కలిసి పరిశీలించి.. పరిహారం అందలేదని నిర్వాసిత గ్రామస్థుల అందజేసిన విన్నపాలను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాధితుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని స్పష్టం చేశారు. ప్రభుత్వ స్థాయిలో చర్చించి నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట పాల్గొన్న జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, జీఎన్ఎస్ఎస్ ఎస్ఈ చిన్న కొండారెడ్డి, స్థానిక యువ నాయకులు భూపేష్ రెడ్డి, సంబంధిత రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలు తగవు: మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే, టిడిపి నాయకులకు వైసీపీ మద్దతుదా రులపై కూటమి ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలు తగవని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళ వారం స్థానిక ఎర్రగుంట్ల బైపాస్ రోడ్డులో ఉన్న పేస్ టాప్ మైండ్ జూనియర్ కాలేజీ ఆవరణలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి అతని కుమారుడు నంద్యాల కొండారెడ్డి రాజకీయంగా తమను ఎదుర్కోలేక, వైసీపీ సానుభూతిపరులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. వైసీపీ పార్టీకి సానుభూతిపరుడైన ఖురేషి అనే వ్యక్తి విద్యాసంస్థలు నడుపుతున్నాడని అతడిని ఇబ్బంది పెట్టాలని టిడిపి మైనారిటీ నాయకుడు ముక్తియార్ ఈ విద్యాసంస్థను కూలదోయాలని చూస్తున్నాడని ఆరోపించారు. రోడ్డు వెడల్పు లో భాగంగా కాలేజీ అడ్డంగా ఉందని రెవిన్యూ, మున్సిపల్, ఆర్ అండ్ బి, ఎలక్ట్రికల్, పోలీసు అధికారులు కాలేజీ వద్ద కు ప్రోక్ లైనర్తో వచ్చారని తెలిపారు. ప్రొద్దుటూరు లో ప్రభుత్వ అధికారులందరూ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డికి అనుకూలంగానే పని చేస్తున్నారని చట్టపరంగా ఏ అధికారి వ్యవహరించడం లేదని ఆరోపించారు. కళాశాల వ్యవస్థాపకుడు ఖురేషి మాట్లాడుతూ తను చేస్తున్న వ్యాపారాన్ని వదిలి విద్యాసంస్థలు నెలకొల్పి ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పిస్తున్నానని టిడిపి నాయకులు తాను వైసీపీకి సపోర్ట్ చేస్తున్నానని ఉద్దేశపూర్వకంగా ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు. పరిస్థితి ఇలాగే చేస్తే తాను ఆత్మహత్య చేసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శేఖర్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ సి.ఎస్. ఖాజామొహిద్దీన్, కౌన్సిలర్ సుబ్బారెడ్డి, వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహించిన రావులపల్లె విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ పై సస్పెన్షన్ వేటు

**ఖాజీపేట మేజర్‌న్యూస్:** విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన రావులపల్లె గ్రామ సచివాలయం హార్టికల్చర్ అసిస్టెంట్ సురేంద్రపై అధికారులు సస్పెన్షన్ వేటు వేశారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఉత్తర్వులు జారీ చేశారు.విత్తనాల పంపిణీ,ఈ క్రాప్ వంటి బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించకపోవడంతో ఈ చర్య తీసుకున్నట్లు జిల్లా వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. ఈ%-%క్రాప్ డేటా ప్రకారం రావులపల్లె గ్రామంలో పంట నమోదు శూన్యంగా, దుంపలగట్టు గ్రామంలో674 ఎకరాలు ఉండగా కేవలం 161 ఎకరాల్లో మాత్రమే పంట నమోదైందని అధికారులు పేర్కొన్నారు. పలుమార్లు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు హెచ్చరికలు చేసినా పనితీరు మెరుగుపడకపోవ డంతో చివరికి సస్పెన్షన్ నిర్ణయం తీసుకున్నారు.

## రేగులకుంట పంచాయతీ గ్రామాలను పరిశీలించిన ఎంపీడీవో



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** రేకులకుంట పంచాయతీల్లోని అన్ని గ్రామాల్లో పర్యటించిన ఎంపీడీవో రామచంద్రారెడ్డి, అలాగే సచివాలయాలు, ఎస్ డబ్ల్యూ పిసి సెంటర్స్, పాఠశా లలు, అంగన్వాడి తదితర వాటిని పరిశీలించి. సచివాలయం సిబ్బం ది సమయపాలన పాటించాలని ఆయన అన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్యం త్రాగునీటి సమస్య లపై స్థానిక ప్రజలు, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు కానాల మల్లికార్జున రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పంచాయతీ సెక్రెటరీ, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచే చెకుముకి పరీక్ష

### ఘనంగా మండల స్థాయి చెకుముకి సంబరాలు



**కడప, మేజర్‌న్యూస్:** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం సిద్దవటం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి సైన్స్ ప్రతిభా పరీక్షలు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి, మండలంలోని పలు పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు, ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సమీర్ బాష మాట్లాడుతూ చెకుముకి పరీక్షలు విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలను పెంచుతాయని, ప్రతి విద్యార్థి ప్రశ్నించే ధోరణి పెంచుకోవాలని, అదే నిజమైన విజ్ఞానమని అన్నారు, జన విజ్ఞాన వేదిక శాస్త్రీయ సమాజ ఏర్పాటు కోసం నిరంతరం వైవిధ్యభరిత కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మూఢవిశ్వాసాలను దూరం చేస్తోందని తెలిపారు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత మాట్లాడుతూ ఈ తరహా పోటీలు విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసి వాళ్లను చైతన్యవంతుల్ని చేస్తాయని పేర్కొన్నారు. జె.వీ.వి. రాష్ట్ర సభ్యులు బాలు గారి వెంకటసుబ్బయ్య, మండల అధ్యక్షులు రామకేశవ, ఉపాధ్యాయులు డాక్టర్ హరి, కొండయ్య, శ్రీనివాసులు మాట్లాడుతూ చెకుముకి పరీక్షల ద్వారా పిల్లల్లో ఉన్న ఆలోచనశక్తి, పరిశీలనా దృష్టి, సమస్య పరిష్కార నైపుణ్యం వేగంగా అభివృద్ధి చెందుతాయని అభిప్రాయపడ్డారు, ఈ పోటీల్లో మాధవరంలోని హ్యాపీ కిడ్స్ పాఠశాల విద్యార్థులు హెూస్మితా రెడ్డి, యోగిత, శ్రీ దీక్షితా రెడ్డి మరియు వెంకటేశ్వరపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చక్రధర్, సుధా, కావేరి మొదటి స్థానంలో నిలిచి జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు అర్హత సాధించారు. విజేతలకు మెడల్స్, మెమెంటోలు, ప్రశంసా పత్రాలు, చెకుముకి పుస్తకాలు అందజేయబడ్డాయి, కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చట్టాలపై అవగాహన కార్యక్రమం

### హాజరైన సీఐ, ఎస్ఐ



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలోని ఓఎల్ఎఫ్ ఉన్నత పాఠశాలను సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు మరియు ఎస్సై కొండారెడ్డి లు మంగళవారం సందర్శించారు. అనంతరం వారు ఈవ్ టీజింగ్, డయల్ 100, బాల్య వివాహాలు, ఫోక్సో కేసులు, ట్రాఫిక్, సైబర్ నేరాలు తదితర చట్టాలపై విద్యార్థులతో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## యోగా ప్రాముఖ్యతపై అవగాహన

### ఎన్ఎస్ఎస్ అధికారి డా.ఓబుల్ రెడ్డి




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాల ద్వారా యోగ సాధన ప్రాముఖ్యతపై అవగాహన కల్పించినట్లు అధికారి డా.ఓబుల్ రెడ్డి తెలిపారు. మంగళవారం తంగేడుపల్లి ప్రాథమిక పాఠశాలలో ఆ ప్రత్యేక శిబిరాలు ముగింపు సందర్భంగా ముఖ్య అతిథిగా విశ్రాంత అధ్యాపకుడు రామకృష్ణారెడ్డి హజరై పలు దిశానిర్దేశాలు చేశారు. యోగ సాధన ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని, ఆరు రకాల ఆసనాలను విధ్యార్థులకు సాధన చేయించారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర మాట్లాడుతూ సమాజ సేవ దేవుడు ఇచ్చిన వరమని, దీని ద్వారా నాయకత్వ లక్షణాలు, సమాజం పట్ల అవగాహన కలిగిస్తాయని వెల్లడించారు. విధ్యార్థి దశలోనే సేవా భావాన్ని కలిగి ఉండడం ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఏర్పడుతుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం షమీనా బాను, ఉపాధ్యాయులు రాఘవరెడ్డి, విజయలక్ష్మి, గ్రామ నాయకుడు శేఖర్ రెడ్డి, కళాశాల అధ్యాపకుడు డా.సతీష్, విద్యా వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి పోటీలలో జిల్లా స్థాయికి ఎంపికైన శంకరాచార్య హై స్కూల్ విద్యార్థులు

### కరస్పాండెంట్ మూలె రామమోహన్ రెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** జిల్లాస్థాయి చెకుముకి పోటీలకు శంకరాచార్య హై స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు కరస్పాండెంట్ మూలే రామమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం దువ్వూరు మండలం పుల్లారెడ్డిపేటలోని శ్రీ లక్ష్మీ శ్రీనివాస జూనియర్ కళాశాలలో జరిగిన మండల స్థాయి చెకుముకి సైన్స్ పోటీలలో గుడిపాడు గ్రామంలోని శ్రీ శంకరాచార్య హై స్కూల్ విద్యార్థులు మొదటి మరియు రెండవ స్థానాలను సంపాదించారు. మొదటి స్థానంలో నిలిచిన గ్రూప్ విద్యార్థులు పిచ్చేళ్ళ ఫణీంద్ర గుడిపాడు, కుప్పన్నగారి సుచరిత భీమునిపాడు, తులబండి రూపేష్ సంజీవరెడ్డి పల్లె, రెండవ స్థానంలో నిలిచిన గ్రూపు విద్యార్థులు ఆవుల నిఖిల్ కుమార్ రెడ్డి చిన్నసింగనపల్లె, నారుపల్లె చేతన్ కుమార్ రెడ్డి చిన్నసింగనపల్లె, వరి కోటి మేఘనారెడ్డి గుడిపాడు,మొదటి గ్రూపు విద్యార్థులు ఈనెల 23వ తేదీన కడపలో జరిగే జిల్లాస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా మొదటి స్థానం సాధించిన మరియు రెండో స్థానం సాధించిన విద్యార్థులను ఎస్ఎల్ఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిన్న దుర్గన్న ముమెంటోలు సర్టిఫికెట్లు మెడల్స్ తో సత్కరించడం జరిగింది.అలాగే పాఠశాల ఉపాధ్యాయ బృందం కూడా విద్యార్థులను అభినందించడం జరిగిందని కరస్పాండెంట్ మూలే రామ్మోహన్ రెడ్డి, ఇంచార్జి బడుగు ప్రతాప్ తెలిపారు.

## బాలికలు విద్యలోనే కాదు, క్రీడల్లోనూ రాణించాలి - సీడీపీవో శ్రీదేవి



**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖాజీపేట మండల పరిధిలోని అన్ని జడ్పి హై స్కూల్‌లు, కెజీబీవీ పాఠశాలల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. అక్టోబర్ 11 నుండి 18 వరకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం వంటి పోటీలను నిర్వహించగా, ప్రతి పాఠశాల నుండి ఒక బాలికను ఎంపిక చేశారు.ఎంపికైన బాలికలకు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ మైదుకూరు సీడీపీవో శ్రీమతి శ్రీదేవి ఆధ్వర్యంలో బహుమతులు పంపిణీ చేశారు. మండలంలోని ఆరు జడ్పి హై స్కూల్‌లకు సంబంధించిన ఆరు మంది బాలికలను ఎంపిక చేసి ఖాజీపేట గర్ల్స్ హై స్కూల్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా సీడీపీవో శ్రీదేవి మాట్లాడుతూ బాలికలు విద్యలో మాత్రమే కాకుండా క్రీడల్లో కూడా ముందుకు రావాలని సూచించారు. సమాజంలో బాల్యవివాహాలు, రక్తహీనత, మహిళా అక్రమ రవాణా (ట్రాఫికింగ్) వంటి సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. బాలికలు తమ లక్ష్యాలను సాధించడంలో ఆత్మవిశ్వాసం పెంచుకోవాలని ఆమె హితవు పలికారు.ఈ కార్యక్రమంలో ఖాజీపేట ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, టీచర్లు, ఆంగన్‌వాడీ సిబ్బంది, సోషల్ వర్కర్లు పాల్గొన్నారు.

## సైన్స్ పట్ల శాస్త్రీయ దృక్పథంతో మెలగాలి

### ఎంఇఓ వెంకట్రామిరెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** విద్యార్థులు సైన్స్ పట్ల శాస్త్రీయ దృక్పథంతో మెలగాలని ఎంఇఓ వెంకట్రామిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటిలు నిర్వహించారు. అనంతరం ఎంఇఓ వెంకట్రామిరెడ్డి, ఉర్దూ పాఠశాల హెచ్ఎం ప్రసాద్, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి చెరుకూరి శ్రీనివాసులు, మండల కార్యదర్శి కేశవులు చేతుల మీదుగా విజేతలుగా నిలిచిన విధ్యార్థులకు మెమోంటో అందజేశారు. జనవిజ్ఞానవేదిక ఎంతో శ్రమ ద్వారా పాఠశాల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పోటిలు నిర్వహించి, విద్యార్థుల్లోని జిజ్ఞాస ని వెలికితీసేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విభాగంలో మొదటి స్థానం జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాల, ద్వితీయ స్థానం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, తృతీయస్థానం జడ్పీబాలికల ఉన్నతపాఠశాల విద్యార్థులు నిలిచారన్నారు.

## చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌లో సెయింట్ ఆంటోనీస్ విద్యార్థుల ప్రతిభ



**కలసపాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ,జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో నిర్వహించిన, చెకుముకి టాలెంట్ టెస్టులో భాగంగా స్థానిక సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను సాధించి మండల టాపర్స్ గా నిలిచి సర్టిఫికెట్స్, పథకాలను మెమొంటోలను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, మరియు ప్రిన్సిపల్, చిత్త, రాజశేఖర్ రెడ్డి, ప్రభావతి , ఇరువురు మాట్లాడుతూ ప్రస్తుతం పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలే కాకుండా విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు అప్పుడప్పుడు న్యూస్ పేపర్స్ జనరల్ నాలెడ్జ పుస్తకాలు చదవాలని ఆయన తెలిపారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ చిత్తా, ప్రభావతి మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు మనో ధైర్యాన్ని మనోవిజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు చక్కటి అవకాశాలు ఉన్నాయని అన్నారు. విద్యార్థులు చక్కటి ప్రతిభను కనపరిచి సర్టిఫికెట్స్ మరియు పథకాలు మరియు మెమొంటోలను కైవసం చేసుకున్నందుకు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను, విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రథమ బహుమతి సాధించిన వంశీ టీంను, రెండో బహుమతి సాధించిన జయదీప్ టీంను, మూడవ బహుమతి సాధించిన విశ్వ సూర్య టీంను మరియు వారికి సహాయ ఉపాధ్యాయుడైన ఫయాజుద్దీన్‌ను అభినందించారు.

## బద్వేల్, గోపవరం మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతం

### 16 పాఠశాలల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటారు



**బద్వేలు, మేజర్‌న్యూస్ :** బద్వేల్, గోపవరం మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతమయ్యాయని జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు శివప్రసాద్, కార్యదర్శి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులలోని నైపుణ్యత వెలికి తీసేందుకే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అందులో భాగంగా మంగళవారం బద్వేల్ గోపవరం మండలాల నుంచి దాదాపుగా 16 పాఠశాలల విద్యార్థులు పాల్గొనడం విశేషమన్నారు. ఈ కార్యక్రమం బద్వేలు,గోపవరం మండలాల ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బద్వేలు ఆవరణలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మొత్తం 16 పాఠశాలలు తమ తమ టీములతో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాయి.

**జిల్లాస్థాయిలో జరగబోయే సైన్స్ సంబరాలకు అర్హతసాధించిన పాఠశాలలు:** బద్వేలు మండలం నుండి శ్రీ సాయి చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ గోపవరం మండలం నుండి శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ అలాగే, బద్వేలు మండలం నుంచి శ్రీ శిరిడి సాయి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చెన్నకేశంపల్లి పాఠశాలలు రెండవ మరియు మూడవ స్థానాలను సాధించగా, గోపవరం మండలం నుంచి నేతాజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మరియు ఫాతిమా ఇంగ్లీష్ మీడియం స్కూల్లు రెండవ, మూడవ స్థానాల్లో నిలిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బద్వేల్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాజులపల్లి వెంకట సుబ్బారెడ్డి, ఎంఈఓలు డి. ప్రమీల, యస్. మల్లిక, హెడ్మాస్టర్ పెంచలయ్య, రాజుపాలెం తెలుగు ఉపాధ్యాయులు మాదన విజయ్ కుమార్ లు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారులు చింతంరెడ్డి రామచంద్రారెడ్డి, మండల అధ్యక్షులు యం. శివ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, ముడియం చిన్ని, ఉపాధ్యాయులు కే. శివప్రసాద్ రావు, పద్మనాభరావు, యం. శివ శంకరయ్య, పి. సుధాకర్ రెడ్డి, బి. నరసింహారెడ్డి, సుధాకర్, థామస్ ఫ్రాన్సిస్ బాబు, వొకేషనల్ టీచర్లు వాసు, సునీత్, అక్షయ్ కుమార్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు విజేత పాఠశాలలకు శుభాకాంక్షలు తెలుపుతూ, విద్యార్థులు విజ్ఞానపరంగా మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్‌ని కలిసిన బీటెక్ రవి

### పులివెందుల నియోజకవర్గ సమస్యలపై వినతి

**పులివెందుల మేజర్‌న్యూస్ :** కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ని మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి , తుంగభద్ర ప్రోజెక్టు హై లెవెల్ కెనాల్ చైర్మన్ శ్రీ మారెడ్డి జోగిరెడ్డి , సింహాద్రిపురం మాజీ జడ్పీటీసీ శ్రీ పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి మరియు పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీ గడ్డం అమర్నాథ్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గంలో నెల కొన్న పలు సమస్యలను వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా, పులివెందుల మార్కెట్ యార్డుకు సంబంధించిన పలు అభివృద్ధి పనులపై చర్చించారు. మార్కెట్ యార్డుకు నూతన 'గేట్' నిర్మాణం, రైతులకు మరియు ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు 'వాటర్ ప్లాంట్' ఏర్పాటు, అలాగే జాతీయ వ్యవసాయ మార్కెట్ ఈ నామ్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయడం గురించి కలెక్టర్ కి విన్నవించారు.అనంతరం, బీటెక్ రవి మాట్లాడుతూ,ముఖ్యంగా పులివెందుల మార్కెట్ యార్డుకు సంబంధించి కొన్ని ప్రధాన అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాము. మా యార్డ్ చైర్మన్ అమ



ర్నాథ్ యాదవ్ యార్డుకు నూతన 'గేట్' నిర్మాణం, రైతుల సౌకర్యార్థం ఒక 'వాటర్ ప్లాంట్' ఏర్పాటు మరియు 'ఈ-నామ్' అమలు గురించి కలెక్టర్ తో చర్చించారు.అలాగే, పులివెందుల నియోజకవర్గంలో ఉన్న సమస్యలను కూడా కలెక్టర్ కి విన్నవించడం జరిగింది. మా వినతులపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. సమస్యలను పరిశీలించి, త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు," అని తెలిపారు.

## వెలిదండ్ల దేవరకోనలో కార్తీక పున్నమి వేడుకలు ఘనంగా నిర్వహించారు



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని వెలిదండ్ల సమీపంలో ఉన్న దేవర కోనలో వరదరాజుల స్వామి వారికి అభిషేకాలు పూజలు కార్తీక దీపాలు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో జరగనున్నాయి. అలాగే గత 4 నెలలుగా నిర్వహిస్తున్నవ్రత శ్రీ హరి హర క్షేత్రం నందు దీక్ష మరియు భాగవత పట్టణం కొనసాగుతున్న నేపథ్యంలో నేడు బుదవారం కార్తీక పౌర్ణమి తో పూర్ణాహుతి తో సంపూర్ణం కానున్నది.ఈ నేపద్యం లో ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మాజీ రాజ్య సభ సభ్యులు, తులసి రెడ్డి, కమ లపాడు పీఠాధిపతి శ్రద్ధ నందా స్వాములు, ముఖ్య అధి తులుగా హాజరు కానున్నట్లు హరిహరక్షేత్రం సమాజం అధ్యక్షులు నారాయణ రెడ్డి ,దత్తారా జముంద్రస్వామి, తెలిపారు. అలాగే వెలిదండ్ల శ్రీ మహాత్మా గాంధీ విద్యార్థుల చే కోలాట ప్రదర్శనం మరియు జ్యోతుల ప్రదర్శనం ఈ కార్య క్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకునేలా జరగ నున్నది. కావున చుట్టుపక్కల గ్రామస్తులు భాగవత పండితులు భక్తులు ఈ కార్యక్రమానికి వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని భాగవత పండితులు,భక్తులు తదితరులు పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.

## మండల స్థాయి 'చెకుముకి' విజేత అహోబిలాపురం హైస్కూల్



**పులివెందుల మేజర్‌న్యూస్ :** చెకుముకి సంబరాలలో భాగంగా పులివెందుల మండల స్థాయి చెకుముకి పోటీ పరీక్ష స్థానిక జిల్లా పరిషత్ బాలికో న్నత పాఠశాలలో జరిగింది. ఇందులో ప్రభుత్వ పాఠశాలల విభాగము నుంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్) అహోబిలాపురం విద్యార్థులు అఖిల్, దీక్షిత, నాగతేజేశ్వర్ రెడ్డి ప్రథమ స్థానంలో నిలిచారు. ద్వితీయ స్థానాన్ని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల,తృతీయ స్థానాన్ని రమణ పసత్రం ఉన్నత పాఠశాల విద్యార్థులు పొందారు. ప్రైవేట్ పాఠశాలల విభాగం నుంచి పులివెందులలోని శ్రీ విద్యాధరి విద్యార్థులు ధీరజ్, చవితాదేవి, సాయి దీక్షిత మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ప్రథమ స్థానంలో నిలిచిన చిన్నారులు ఈనెల 23న జిల్లాస్థాయి పోటీలలో పాల్గొంటారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన పాఠశాలలకు జ్ఞాపికలు, పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రశంసా పత్రాలు, పతకాలు అందించారు. బహుమతి ప్రదానోత్సవం లో ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖాధికారి ఎస్. రామానాయుడు మాట్లాడుతూ పోటీలలో విజయం కంటే పాల్గొనడం ప్రధానమని, ప్రయత్నం ఆపకుండా పట్టుదలతో శ్రమిస్తే విజయాలు తప్పక లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బాధ్య ప్రధానోపా ధ్యాయురాలు వీరలక్షుమ్మ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం పరిశీలనలో పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి




**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** పెండ్లిమర్రి మండలం చెర్లోపల్లి పంచాయతీ, భైరవ గుట్ట ప్రాంతంలో మంగళవారం నాడు జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి వర్షంలో సైతం పారిశుద్ధ్యం పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆమె పంచాయతీ కార్యదర్శులతో పరిసరాల పరిశుభ్రత,, ముఖ్యంగా వ్యర్థ పదార్థాలను గృహాలలోనే ఉంచుకోవడం వల్ల అవి విషపూరితం అయ్యే ప్రమాదం ఉందని వాటి కలుషితం వల్ల రకరకాల వ్యాధుల బారిన పడవలసి వస్తుందని కాబట్టి మీరు గ్రామాలలో ఉన్న స్త్రీలను పరిసరాల శుభ్రత పై అవగాహన కల్పించాలని కోరారు... ఈ కార్య క్రమంలో ఆమె వెంట చెర్లోపల్లి సర్పంచ్ ఎస్ పి జి ఆర్, ఎంపీడీవో జగన్మోహన్ రెడ్డి, ఈ.వో.పీ.ఆర్.డి గంగులయ్య, చర్లోపల్లి కార్యదర్శి చంద్ర ,పెండ్లిమర్రి కార్యదర్శి రాజీవ్ రెడ్డి, వెల్లటూరు కార్యదర్శి భాస్కర్ పాల్గొన్నారు.

## నాగేంద్ర కుటుంబాన్ని ఆదుకోవాలి

### షార్ట్ సర్క్యూట్ వలన సోఫా దుకాణం దగ్ధం
### సుమారు 12 లక్షల వరకు నష్టం
### రాష్ట్ర పిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాసన్ రెడ్డి




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులలోని బైపాస్ రోడ్ లో అనే సోఫా సెట్ షాపు లో కరెంటు షాక్ సర్క్యూట్ వల్ల రూములో మంటలు చెలరేగి షాపు పూర్తిగా దద్దమైన సంఘటన మంగళవారం చోటు చేసుకోవడం జరిగిందని రాష్ట్ర పిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. షార్ట్ సర్క్యూట్ జరిగి సోఫాసిట్ దుకాణం కాలిపోయిన విషయం తెలుసుకున్న శ్రీనివాసరెడ్డి ఘటన స్థలాన్ని చేరుకొని నాగేంద్ర,పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగేంద్రప్రసాద్ అనే వ్యక్తి సోఫా సెట్ దుకాణం పెట్టుకొని తన కుటుంబాన్ని పోషించుకునేవాడని దురదృష్టవశాత్తు షార్ట్ సర్క్యూట్ వలన మంటలు చెలరేగి షాప్ లో ఉన్న సోఫా సెట్స్ పూర్తిగా దగ్ధమై దాదాపు 12 లక్షల వరకు నష్టం వాటిల్లిందని ప్రభుత్వం వెంటనే నాగేంద్ర కుటుంబాన్ని మానవతాద దృష్టితో ఆలోచించి నాగేంద్ర కుటుంబం రోడ్డు పాల్ కాకుండా ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరఫున ఆయన డిమాండ్ చేస్తూ విజ్ఞప్తి చేశారు.

## రాకపోకలకు అనుకూలముగా వంతెనను నిర్మించండి

### మండల బీజేపీ అధ్యక్షులు చిన్న గోపాల్ రెడ్డి



**చాపాడు మేజర్‌న్యూస్ :** చాపాడు మండల పరిధిలోని కేతవరం గ్రామం నుండి పొలాలకు పోవుటకు కేతవరం నుండి అల్లాడుపల్లె దేవలాలు క్రాసింగ్ వరకు మెటల్ రోడ్డు కలదు. ఈ మెటల్ రోడ్డు నుండి గ్రామంలో ఉన్నటువంటి పశువులు, ట్రాక్టర్లు, ఎడ్లబండ్లు పొలాలకు పోవుటకు మరియు పొలాల నుండి వరిగడ్డిని తోలుటకు ఈ మెటల్ రోడ్డు చాలా ఉపయోగకరంగా ఉన్నది. అటువంటి రోడ్డును నేషనల్ హైవే వారు చిన్న బాక్స్ టైపు దారిని నిర్మిస్తున్నారని. ఈ దారి గుండా ట్రాక్టర్లు గాని ఎడ్లబండ్లు గాని.ధాన్యమును తోలుటకు ఉపయోగపడదని.ఈ విషయమై సోమాపురం దగ్గరలో ఉన్న డిపీఎం గారికి, అలాగే కడపలో ఉండే నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ అశోక్ కుమార్ రెడ్డి ని కలిసి 20 అడుగుల వెడల్పు 16 అడుగుల ఎత్తులో ఒక బ్రిడ్జి నిర్మించి రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. ఆయన సానుకూలంగానే స్పందించి ఎంక్వయిరీ చేసి బ్రిడ్జినిర్మిస్తామని చెప్పడం జరిగినది. కానీ చిన్న ఇరుకు వంతెన నిర్మించినచో కేతవరం గ్రామ ప్రజలందరూ ఒప్పుకొనే ప్రసక్తే ఉండదని పత్రికాముఖంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు లింగందిన్నె నారపరెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు

### భక్తుడు కడియాల లక్ష్మీనారాయణ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలో శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం అయ్యప్ప స్వాములకు మధ్యాహ్న బిక్ష కడియాల లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో ముందుగా పరమేశ్వరునికి అయ్యప్పకు లక్ష్మీనారాయణ కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించి స్వామివారి దీవెనలు అందుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము అయ్యప్ప మాల శివమాల ధరించినటువంటి భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టడం మిట్టమల్లేశ్వరుడు కల్పించిన ఒక దీవెనల భావించి స్వాములకు అన్నదాన కార్యక్రమం చేపట్టడం సంతోషాన్ని కలిగిస్తోందని, ఆ మిట్టమల్లేశ్వరుడు హర హర పుత్రుడు అయ్యప్ప స్వాముల దీవెనలు ప్రతి ఒక్కరికి కలగాలని కోరుకుంటూ, అన్నదానానికి మించిన మరో దానం లేదనే భావంతో స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు భక్తులు ఆల నిర్వాహకులు కడియాల లక్ష్మి నారాయణ కుటుంబ సభ్యులు, ఐటిఐ ఆంజనేయులు బండల మురళి, మధు తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న దర్శనానికి గోవింద మాల స్వాములు పాదయాత్ర



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం గ్రామంలో మహేశ్వర్ రెడ్డి జయరామిరెడ్డిలు గోవింద మాల ధరించి అంధ మండల కాలం పూర్తిచేసుకుని తిరుమల వెంకన్న దర్శనానికి పాదయాత్రగా బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో బాగంగా మంగళవారం ముందుగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు .మహేశ్వరరెడ్డి జయ రామిరెడ్డి ల తో కలసి పురుషులు10 మంది మహిళలు 6 మంది తిరు మలకు పాదయాత్ర గా బయలు దేరి వెళ్లారు. అనంతరం బలపనూరు అంకాలమ్మ గూడూరు గండి రాయ చోటి మీదుగా తిరుమల శ్రీ శ్రీవారి సన్నిధికి చేరుకొని సామూహిక పూజలు నిర్వహించనున్నారు ఆయా గ్రామాల వద్దభక్తులు స్వాగతం పలికి దీవెన లు అందిస్తున్నారు 250 కి మీ దూరాన్ని 6 రోజులకు చేరు కొని స్వామి దర్శనం చేసుకుంటాం అని, పాదయాత్ర బృందం సభ్యులు తెలిపారు.

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన - ఎంపీడీవో వెంకటరమణయ్య



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని మంగళవారం ఎంపీడీవో వెంకటరమణయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా భోజనం నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన రుచికరంగా భోజనాన్ని విద్యార్థులకు పెట్టాలని నిర్వాహకులకు సూచించారు. పరిశుభ్రత పాటించాలని సూచించారు. నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పుట్టిన ప్రతి బిడ్డ గ్రోత్ పై ప్రతి తల్లికి అవగాహన కల్పించడమే తమ ధ్యేయం

## వైద్యాధికారులు డాక్టర్ శైలజ, డాక్టర్ సాయి తేజ




**కలసపాడు: మేజర్‌న్యూస్ :** పుట్టిన ప్రతి బిడ్డను గమనిస్తూ తల్లికి బిడ్డ గురించి తెలియజేసి అవగాహన కల్పించడం పై కలసపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సోమవారం ఆశ డే సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వైద్యాధికారులు డా .శైలజ, డా.సాయి తేజ మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డ గ్రోత్ గమనిస్తూ తల్లికి బిడ్డ గురించి తెలియజేసి అవగాహన కల్పించడం పై ఆశా డే సందర్భంగా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు తల్లి బిడ్డా గురించి అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహీంచారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ఈ మధ్య వచ్చిన "'మెంతా తుఫాన్'" కారణంగా అన్నిగ్రామాలలో నీటి నిల్వ ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చెల్లించాలని వారికి తెలియజేసి ఆశా కార్యకర్తలు అందరికి మూడు లీటర్ల "అభేట్" ద్రావణం అందజేశారు. అలాగే మీ గ్రామాలలో సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్య దర్శి సహకారంతో గ్రామాలలో పారిశుధ్య చర్యలు సక్రమంగా అమలు చేయడం కోసం గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలకు అందరికి కొత్త గా వచ్చిన "సిమ్ కార్డులు" అందజేశారు. ముఖ్యంగా ఈ నెల అనగా నవంబర్ 17 వ తేదీ నుండి 31 తేదీ వరకు ఎల్.సీ.డి.సి ( లె ప్ర సి) సర్వే ఉన్నందున ఏ.ఎన్.ఎం.లు అందరూ యాక్షన్ ప్లాన్ తయారు చేయాలనీ ఆదేశించారు. కొత్తగా వచ్చిన రోటా సీల్ టీకా గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో సామాజిక ఆరోగ్య అధికారి వెంకట సుబ్బమ్మ, హెల్త్ అసిస్టెంట్ రామతీర్థం, యం. యల్.హెచ్.పిలు, ఎ.ఎన్.ఎం.లు, ఆశా వర్కర్లులు పాల్గొన్నారు.

# విజ్ఞాన సర్వస్వం రామాయణం సర్వ సమగ్ర విజ్ఞాన శాస్త్రం



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠం మండలం గంగిరెడ్డి పల్లె గ్రామ రామాలయంలో మంగళవారం ధార్మిక కార్యక్రమాలు ప్రారంభ మయ్యాయి . రామా యణం అనే అంశంపై చాపాడు వెంకట సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ మానవుడిగా ఎలా జీవిం చాలో రామాయణం తెలుపుతుం దన్నారు వ్యక్తి ధర్మం రాజ ధర్మం పుత్ర ధర్మం నాకు మించి మానవ ధర్మం రామ కథలో అంతర్లీనం అని తెలిపారు ఈ కార్యక్రమం ప్రోగ్రాం ప్రోగ్రాం అసిస్టెంట్ గోపి బాబు పర్యవేక్షణలో జరిగింది నాలుగవ తేదీ నుండి 8వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయి అని అన్నారు ధార్మిక ఉపన్యాసాలు భజనలు ప్రతిరోజు రాత్రి 7 గంటల నుండి 8:30 వరకు జరుగుతాయి శుక్రవారం కుంకుమ పూజ జరుగుతుందని అన్నారు రమణారెడ్డి నరసింహారెడ్డి అంకిరెడ్డి నాగరాజు శ్రీనివాసులు రెడ్డి అర్చకులు సుబ్బారావు లక్ష్మీదేవి కుమారి లక్ష్మీ ప్రసన్న తదితర భక్తులు విశేషంగా పాల్గొన్నారు

# భూమాత రక్షణ కార్యక్రమం ద్వారా ఎరువుల వినియోగం పైన అవగాహన కార్యక్రమం

## ఎరువుల వినియోగాన్ని తగ్గించండి. - సేంద్రియ ఎరువులు మరియు పచ్చిరొట్ట ఫైర్లు జీవన ఎరువులను వాడకం పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. - మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి, నాగభూషణం రెడ్డి




**కమలాపురం మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయం నందు ఎరువుల విక్రయదారులు, రైతులు ,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతు సేవా కేంద్రాల సిబ్బందితో భూమాత సంరక్షణ కార్యక్రమంలో భాగంగా ఎరువుల వినియోగం పైన మండల వ్యవసాయ అధికారి ఎం. సరస్వతి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సరస్వతి మాట్లాడుతూ విచక్షణారహితంగా ఎరువులు వాడకం ద్వారా మానవాళి మనుగడకే ముప్పు ఏర్పడిందని కావున రైతులు శాస్త్రవేత్తలు నిర్దేశించిన మోతాదుకు సరిపడా ఎరువుల వాడాలని పంటల వారీగా కేటాయించిన నిధులను అవసరమైన దశలలో వినియోగించినట్లయితే తద్వారా సరైన దిగుబడులు సాధించవచ్చని ఆమె రైతులను ఉద్దేశించి తెలిపారు.అదేవిధంగా ఎరువుల విక్రయ దారులను ఉద్దేశించి రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచుకోవాలని అవసరమైన మోతాదుకు సరిపడా ఎరువులు మాత్రమే అందజేయాలని తెలియజేశారు. కమలాపురం సాంకేతిక వ్యవసాయ అధికారి. నాగభూషణ్ రెడ్డి మాట్లాడుతూ భూమాత రక్షణ కార్యక్రమంలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా ఎరువుల వినియోగాన్ని మరియు అవసరమైన మేరకు మాత్రమే ప్రోత్సహించే దిశగా ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయి అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఎరువుల సబ్సిడీ కొరకై దేశవ్యాప్తంగా 1,50,000 కోట్ల రూపాయలు నిధులు కేటాయిస్తుందని రైతులు విచక్షణారహితంగా ఎరువులు వాడకం ద్వారా భూ మాత రక్షణ కరువైందని తద్వారా మనుషుల ఆరోగ్యం అనారోగ్యంగా మారుతుందని శాస్త్రవేత్తలు నిర్దేశించిన మోతాదులో ఆయా పంటలలో వినియోగం జరగాలని దీనిపైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని డివిజన్ పరిధిలోని ఎరువుల విక్రయదారులకు తెలియజేశారు అదేవిధంగా రైతులు పండించే పంటలకు మోతాదుకు మించి ఎరువులు వాడినట్లయితే ఎటువంటి ప్రయోజనం జరగదని తద్వారా రైతులకు పెట్టుబడి పెరుగుతుందని అదేవిధంగా ప్రభుత్వానికి సబ్సిడీ కొరకై కేటాయించిన నిధులు పెరుగుతాయని అదే విధంగా ఎరువులు విక్రయిదారులు రైతులకు ఇచ్చే ఎరువులను బయోమెట్రిక్ అథెంటికేసన్ ద్వారా కావాల్సిన రైతులకు అవసరమైన మోతాదుకు మాత్రమే ఎరువులు అందజేయాలని వాటికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఎరువుల డీలర్స్ ను ఉద్దేశించి తెలిపారు. అదేవిధంగా ఎరువుల వినియోగాన్ని తగ్గించి భూమాత ను రక్షించాలని రైతులను ఉద్దేశించి తెలిపారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటల యాజమాన్య పద్ధతులు మరియు ఆచరించవలసిన విషయాలను క్లుప్తంగా వివరించడం జరిగింది తద్వారా రైతులకు పెట్టుబడి తగ్గి ఆదాయం పెంచే దిశగా రసాయనిక ఎరువుల వాడకాన్ని పూర్తిగా తగ్గించే దిశగా రైతులకు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి మరియు రైతు సేవా కేంద్రాల సిబ్బందికి తెలియజేయడం జరిగింది.అదేవిధంగా ప్రకృతి వ్యవసాయం ద్వారా వంటలు పండించిన రైతుల ద్వారా వారు సాగు చేసే వ్యవసాయ విధానాలు పద్ధతుల గురించి ఇతరులకు పూర్తి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాంకేతిక వ్యవసాయ అధికారి . నాగభూషణ్ రెడ్డి మరియు . హా ర్టికల్చర్ అధికారి రెడ్డయ్య ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎరువుల వికయదారులు రైతు సేవ కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ అంకాలమ్మ ప్రధమ వార్షికోత్సవం



**తొండూరు మేజర్‌న్యూస్ :** శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ ప్రధమ వార్షికోత్సవం సందర్భంగా మండల పరిధిలోని ఇనగలూరు గ్రామంలో అంకాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు మంగళవారం గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించార్ను మహిళలు బోనాల ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలో దుర్గసూక్త హోమం, గణపతి,నవగ్రహ,రుద్ర హోమాలు, అంకురార్పణ, ధాన్యధివాసం, ప్రదోషకాల పూజలు,చతుర్వేద పారాయణ సంగీతసేవ, పుష్పాధివాసం,హారతి,మంత్ర పుష్పం,షయ్యాదివాసం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

# వైయస్ భాస్కర్ రెడ్డి దంపతులను కలిసిన కర్ణ,రమేష్ రెడ్డి దంపతులు



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలం కర్ణ పాపయ్య పల్లె గ్రామానికి చెందిన వైకాపా నాయకులు కర్ణ,రమేష్ రెడ్డి, ఆయన సతీమణి కర్ణ భార్గవి రెడ్డి,లు మంగళవారం వైయస్ భాస్కర్ రెడ్డి దంపతులను హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా వారిని కలిశారు. ఈ సందర్భంగా వారే వైయస్ భాస్కర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్ భాస్కర్ రెడ్డి పులివెందుల రాజకీయాల గురించి రమేష్ రెడ్డితో ఆయన చర్చించారు.

# కోటి సంతకాల పుస్తకాలను ఎంపీ అవినాష్ రెడ్డి కి అందజేసిన

## వైకాపా పులివెందుల నియోజకవర్గ యూత్ కన్వీనర్ రామ్ లక్ష్మణ్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని ఒకటో వార్డులో, కాలేజీలలో వైఎస్ఆర్సిపి పులివెందుల నియోజవర్గ యూత్ కన్వీనర్ రామ్ లక్ష్మణ్ రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి, మైనార్టీ నాయకులు ప్రక్రుద్దీన్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని గత ఐదు రోజులుగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంతకాలు చేయించిన పుస్తకాలను మంగళవారం ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డికి ఆయన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా రామ్ లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు జయమ్మ కాలనీ తదితర ప్రాంతాలలో ప్రజలతో స్వచ్ఛందంగా సంతకాలు చేయించి పది పుస్తకాలను ఎంపీ కి అందజేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుపై దెబ్బ కొట్టే విధంగా మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ చేసిన ఈ సంతకాల పుస్తకాలలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సంతకాలు చేసి వారి ఫోన్ నెంబర్లు కూడా వేయడం జరిగిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీలు 17 నిర్మిస్తే, చంద్రబాబు నాయుడు వాటిని ప్రైవేటీకరణ చేసి విద్యార్థుల జీవితాలపై దెబ్బ కొడుతున్నారన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు ఈ కోటి సంతకాల పుస్తకాలను చూసి అయినా, ఎంత తిరుగుబాటు ఉందో గ్రహించి ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలనిఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఫక్రుద్దీన్, సుబ్బయ్య, రఫీ, భాష,తదితరులు వైకాపా నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

# అభివృద్ధిలో సైన్స్ పాత్ర కీలకం - డీఎస్పీ భావన

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ : దేశ, మానవాభివృద్ధిలో సైన్స్ పాత్ర కీలకమని డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ భావన తెలిపారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి మండల స్థాయి ఈరోజు స్థానిక గోల్డెన్ పార్క్ నందు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఎస్పీ భావన ప్రశ్నా పత్రాలు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ సైన్స్ ఆధారంగా ప్రజల జీవనం ఉండాలని, భారతదేశ అభివృద్ధిలో సైన్స్ ప్రముఖ స్థానం వహిస్తుందని అన్నారు. సాంప్రదాయాల్లో శాస్త్రీయంగా ఉన్నాయని విద్యార్థులకు వివరించారు. జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపక నాయకులు డాక్టర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ దొంగ బాబాలను ప్రజలు నమ్మి మోసపోకూడదని చెప్పారు. శాస్త్రీయ ఆలోచనలను విద్యార్థులందరూ ఫాలో కావాలని చెప్పారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడం జెవివి ప్రధాన లక్ష్యమని, చెకుముకి ద్వారా విద్యార్థుల్లో ఆలోచన సరళి పెంచాలని, సృజనాత్మకతను పెంచడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఒకవైపు వర్షం వస్తూ ఉన్న అధిక సంఖ్యలో విద్యార్థులు హాజరు కావడం అభినందనీయమని అన్నారు. చెకుముకి సంబరాలలో విజేతలకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో జెవివి నాయకులు డా.సూర్యనారాయణ రెడ్డి, సునీత, రాజశేఖర్, మురళీ గుప్త, రాజేష్, రాజ్యలక్ష్మి, గోపీనాథ్ రెడ్డి, రవిబాబు, దేవమణి, సుందరమ్మ, శిరీష, వెంకట్, భాస్కర్ రెడ్డి, ఉత్తమ్ రెడ్డి, దేవానంద్, తదితరులు పాల్గొన్నారు. చెకుముకి



విజేతలు ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి బహుమతి ఎస్.పి.సి.యన్ హైస్కూల్, ద్వితీయ బహుమతి వై.వి.ఎస్.హైస్కూల్ తృతీయ బహుమతి ఎస్. కె.సి.వి.ఎస్ హైస్కూల్ పొందగా ప్రైవేటు విభాగంలో తొలి రెండు బహుమతులనూ గౌతమ్ హైస్కూల్ రాగా తృతీయ బహుమతి ని గోపీకృష్ణ హైస్కూల్ వచ్చింది.

### జూనియర్ చెకుముకి విజేతలు:

ప్రభుత్వ స్కూల్ విభాగంలో ఎస్.వివి ప్రభుత్వ బాలుర హైస్కూల్, జిల్లాపరిషత్ చౌడూరు, జిల్లా పరిషత్ అమృత నగర్ లు వరుసగా మొదటి,ద్వితీయ,తృతీ య విభాగంలో వచ్చాయి.ప్రైవేటు విభాగంలో అరవింద, గీతాంజలి, గౌతమ్ హైస్కూల్ లు వరుసగా బహుమతులను సాధిం చాయి. సబ్ జూనియర్ విభాగంలో ప్రభుత్వ విభాగంలో చౌడూరు, రమణ మహర్షి, జిల్లా పరిషత్ చెన్నమరాజుపల్లె రాగా ప్రైవేటు స్కూల్ విభాగంలో గౌతమ్, వాగ్దేవి, ఆదిత్య స్కూల్స్ బహుమతులను సాధించాయి.

## లింగాల ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్



లింగాల మేజర్‌న్యూస్ : లింగాల మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్ పాఠ శాల ప్రధానోపాధ్యాయులు ఎస్.ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగి ంది. పాఠశాల స్థాయిలో 8,9,10 తరగతులలో పాఠశాల స్థాయి టాపర్స్ ముగ్గురు ఈ టాలెంట్ టెస్ట్ లో పాల్గొనడం జరిగింది. అందులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎగువ లింగాల విద్యార్థులు ఆర్.పెద్ద శశిధర్ రెడ్డి, ఎం,మనోహర్ రెడ్డి, ఏ.అస్మితా రెడ్డి విజేతలుగా నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. మొదటి,ద్వితీయ,తృతీయ స్థానంలో విజేత లుగా నిలిచిన విద్యార్థులకి మండల విద్యా శాఖ అధికారి-1 విశ్వ నాథరెడ్డి, మండల విద్యా శాఖ అధికారి-2 రామ కృష్ణయ్య, మెడల్,మెమెంటో , సర్టిఫికెట్స్ అందచేసి అభినందనలు తెలియచేశారు.ఈ కార్య క్రమంలో మండలంలో అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత

### భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం



చక్రాయపేట మేజర్‌న్యూస్ : చక్రాయపేట మండలం గండి క్షేత్రంలో బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ యజమాని బివి సుబ్బారెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం కార్తీక మాసం పురస్కరించుకొని అన్న ప్రసాదకార్యక్రమాన్ని నిర్వహించారు. వాటిలో భాగంగా ముందుగా ఆలయ నిర్వాహకులు సుబ్బారెడ్డిని ఘన స్వాగతం పలికి ఆలయ పండితులచే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్య అన్న ప్రసాదం కోసం 11 లక్షల 116 రూపాయలు దేవస్థానానికి ఇవ్వడం జరిగిందన్నారు. అందులోభాగంగానే కార్తీక మాసం మంగళవారాన్ని పురస్కరించుకొని భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భక్తులకు అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా కలిగిస్తోందని, అన్ని దానాలలో కన్నా అన్నదానం మహా గొప్పదని, గండి ఆంజనేయ స్వామి తనకు కల్పించిన ఈ అవకాశం ఒక పుణ్య కార్యమని భావిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి వి ఎస్ ఆర్ గ్రూప్ సభ్యులు చంద్ర మోహన్ రెడ్డి,మురళి ఓం ప్రకాష్, సురేంద్ర, కృష్ణ,రవి, పాల్గొన్నారు.

## వైయస్సార్ సిపి జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం సంయుక్త కార్యదర్శిగా నూతనంగా నియమింపబడ్డ చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి వైయస్సార్ సిపి కడప జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి ని కలిసి తనపై నమ్మకంతో తనకు ఈ బాధ్యతను అప్పజెప్పినందుకు ఆయనకు పూల బొకే ఇచ్చి శాలువా కప్పి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, జగన్మోహన్ రెడ్డికి తోడుగా నిలబడి రాబోవు ఎన్నికల్లో తిరిగి వైఎస్ఆర్సిపి అధికారంలోకి రావడానికి తన వంతు పార్టీకి ఎల్లవేళలా కృషి చేయాలని యువకులలో ఉత్సాహవంతం నెలకొల్పి ఎప్పటికప్పుడు కూటమి ప్రభుత్వం తప్పులను చూపిస్తూ ప్రజలకు సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ సభ్యులు బైరెడ్డి జగదీశ్ రెడ్డి, మహబూబ్ బాషా, సద్దాం, అస్లాం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయపునః నిర్మాణానికి రూ1,05,000 విరాళం



రాజుపాళెం,మేజర్‌న్యూస్ : భక్తుల పాలిట కొంగుబంగారంగా నిలిచిన వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి ఆలయ పునఃనిర్మాణాంలో భాగంగా సర్వ శ్రేయ నిధికి భక్తులు పెద్ద ఎత్తున విరాళాలు అందిస్తున్నారు దేవస్థానం ఆధ్వర్యంలో నిధుల సేకరణలో భక్తులు భాగస్వామ్యం అవుతున్నారు మంగళవారం మైలవరం మండలం నవాబు పేటకు చెందినబోపతి తిరుమలరెడ్డి ఆయన సతీమణి లక్ష్మి శివ భారతి సర్వశ్రే యనిధికిరూ1,05,000 (లక్ష ఐదు వేలు) విరాళం అందజేశారు ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సంజీ వరాయ స్వామి ధ్యాన మందిరంలో దాత కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు స్వామివారి శేష వస్త్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పాల్గొన్నారు

## విధుల్లో నిర్లక్ష్యం వహించిన రావులపల్లె విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ పై సస్పెన్షన్ వేటు

ఖాజీపేట మేజర్‌న్యూస్ : విధి నిర్వహణలో నిర్ల క్ష్యం వహించిన రావులపల్లె గ్రామ సచివాల యం హార్టికల్చర్ అసిస్టెంట్ సురేంద్రపై అధికా రులు సస్పెన్షన్ వేటు వేశారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఉత్తర్వులు జారీ చేశారు.విత్తనాల పంపి ణీ,ఈ క్రాప్ వంటి బాధ్యతలను సక్రమంగా నిర్వ ర్తించకపోవడంతో చర్య తీసుకున్నట్లు జిల్లా వ్యవ సాయశాఖ అధికారులు తెలిపారు.ఈ క్రాప్ డేటా ప్రకారం రావులపల్లె గ్రామంలో పంట నమో దు శూన్యంగా, దుంపలగట్టు గ్రామంలో 674 ఎక రాలు ఉండగా కేవలం 161 ఎకరాల్లో మాత్ర మే పంట నమోదైందని అధికారులు పేర్కొన్నారు. పలు మార్లు వ్యవసాయ శాఖ ఉన్నతాధికా రులు హెచ్చ రికలు చేసినా పనితీరు మెరుగు పడక పోవడంతో చివరికి సస్పెన్షన్ నిర్ణయం తీసుకున్నారు.

# గోమాతకు అంత్యక్రియలు

పులివెందుల మేజర్‌న్యూస్ : పులివె ందుల పట్టణంలోని స్థానిక భాకరాపురం నందు సోమవారం సాయంత్రం ఓ గోమాత కు విషపు పురుగు కరవడంతో స్థానికంగా ఉన్నటువంటి గణేష్ నగర్ వీధిలోకి వచ్చి పడిపోయింది. ఆ సమయంలో స్థానికంగా ఉన్నటువంటి శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈవో అల్లం రంగనాయకులు , రిటైర్డ్ పి ఈ టి రామకృష్ణారెడ్డి, తొలిసాకు సురేష్, ఎలక్ట్రీషియన్ మున్రెడ్డి, డ్రైవర్ ప్రకాష్, యంగ్ గురుడు, భరత సింహారెడ్డి తదితరులు ఆవుకు చికిత్స చేయించారు. అయితే చికిత్స అనంతరం మంగళవారం ఉదయం ఆవు మృతి చెందింది. దీంతో స్థానికంగా ఉన్నటు వంటి భాకరాపురం వాసులు ఆవును కదిరి రోడ్ లో ఉన్నటువంటి స్థానిక ఆటోనగర్ వద్ద ఉన్న అభ యాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలోకి తీసుకు



వెళ్లారు. అక్కడే గోమాతకు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఆర్టీసీ షరీఫ్, సాఫ్ట్వేర్ ఇంజనీర్ శ్రీకాంత్ రెడ్డి, ఆటో డ్రైవర్ రాజా, స్థానికులు పాల్గొన్నారు.

## హీరో కృష్ణ విగ్రహం కూటమి ప్రభుత్వమునకు తగదు

### - పాశం లక్ష్మీ నరసయ్య



దువ్వూరు, మేజర్‌న్యూస్ : సూపర్ స్టార్ కృష్ణ విగ్రహం తొలగింపు పై పారిశ్రామికవేత్త, పాశం బిల్డర్స్ అధినేత పాశం లక్ష్మీ నరసయ్య పిరికిపంద చర్యఅని అన్నారు. మంగళవారం నర సయ్య దువ్వూరులో మాట్లాడుతూ విశాఖపట్నం జగదంబ సర్కిల్ నందు దివంగత హీరో సూపర్ స్టార్ కృష్ణ విగ్రహం తొలగించడం పై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణ సినిమా పరిశ్రమకు, పార్లమెంట్ సభ్యులు గా ప్రజలకు చేసిన సేవ అనితరసాధ్యం , ఎందరో కళాకారులకు బ్రతుకుతెరువు చూపించిన మహా మనిషి, అలాంటి వారికి ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడవలసిన బాధ్యత స్థానిక కూటమి నాయకులకు ఎంతైనా ఉంది. రాజకీయాలకు సంబంధం లేకుండా మహనీయులను గౌరవించుకోవడం మన బాధ్యతగా ప్రజలు అందరూ గుర్తించాలని కోరారు. కృష్ణ విగ్రహం తొలగింపు పై లక్షలాది అభిమానుల ఆవేదనను అర్థం చేసుకొని ప్రవర్తించాలని కూటమి నాయకులను కోరారు.సందర్భంగా పలువురు అభిమానులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.

# అర్బన్ సీఐ లింగప్ప సహకారంతో అమ్మవారిని దర్శించుకునేందుకు రహదారి ఏర్పాటు

## ధన్యవాదాలు తెలిపిన దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యులు



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో వెలసియున్నశ్రీ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని భక్తులు దర్శించుకునేందుకు పోలీస్ స్టేషన్ ఆవరణంలో భక్తులు వచ్చేందుకు దారి ని ఏర్పాటు ఏర్పాటు చేసేలా కృషి చేయాలని శ్రీదుర్గా మల్లేశ్వర దేవస్థానంఉత్సవ కమిటీ సభ్యులు బద్వేల్ అర్బన్ సిఐ లింగప్పకోరగా వెంటనే అమ్మవారిని దర్శించుకునేందుకు వీలుగా దారిని ఏర్పాటు చేయాలనే సంకల్పంతో దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు దేవస్థానాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకునేందుకు వీలుగా సీఐ లింగప్ప ఆదేశాల మేరకు వెంటనేరహదారిని ఏర్పాటు చేసేందుకుజెసిపి ద్వారా ప్రహరీ గోడ తొలగించి ఆ స్థానంలో గేటు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా సిఐ లింగప్ప మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకునే భక్తులు ఎవ్వరు కూడా రహదారి లేదనే కారణంగా బాధపడకూడదు అని సంకల్పంతో వెంటనే దారినిఏర్పాటు చేయడంతో పాటు ప్రధాన గేటును నిర్మించామని ఆయన తెలిపారు.ఆలయం పరిసర ప్రాంతాల వద్ద పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆలయ పూజారికి సూచించారు. ఆలయ ప్రాంగణంలో సీసీ కెమెరాలు తక్షణమే ఏర్పాటు చేసుకోవాలని ఆయనతెలిపారు. కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకు నేందుకు భక్తులు రోడ్డు నుండి స్టేషన్ ప్రాంగణంలోకి దేవాలయంకు అవ సరమైన రహదారికి ప్రత్యేక జెసిపి ద్వారా సహకరించిన సీఐ లింగప్పకు దేవస్థాన కమిటీ సభ్యులు అదేవిధంగా భక్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు స్వస్తి పలకాలి.

## ఎమ్మెల్సీ డి.సి. గోవింద రెడ్డి.



**కాశి నాయన మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈ కూటమి ప్రభుత్వ నిర్ణయం అయిన ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం కార్యక్రమంలో భాగంగా ఈరోజు బద్వేలు నియోజకవర్గం కాశి నాయన మండలం అమగంపల్లె గ్రామంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి గారు వారితోపాటు నియోజకవర్గం బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరు రమణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు హనుమంత రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ ప్రభాకర్ రెడ్డి, కాశినాయన మండలం అబ్జర్వర్ చిత్తా రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ సురేష్, జిల్లా రైతు విభాగ అధ్యక్షులు నాగ సుబ్బారెడ్డి, అబ్జర్వర్ నరసింహారెడ్డి, పార్టీ ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు

# పేద ప్రజలకు మెరుగైన వైద్యం దూరం చేసేందుకు కూటమి ప్రభుత్వం పీపీపీ విధానం..!

## 17వ వార్డు కౌన్సిలర్ దుద్దుకూర్ సత్యనారాయణ



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో పేద ప్రజలకు మెరుగైన వైద్యం దూరం చేసేందుకు కూటమి ప్రభుత్వం పీపీపీ విధానం ద్వారా ప్రైవేటీకరణకు సిద్ధం చేయడంతో వైయస్సార్సీపి అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విధానాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ చేపట్టామన్నారు. కార్యక్రమంలో భాగంగా మంగళవారం17వ వార్డు కౌన్సిలర్ దుద్దుకూ రుసత్యనారాయణ సారధ్యంలో బద్వేల్ మున్సిపాలిటి పరిధిలోని17 వ వార్డు శ్రీకృష్ణ దేవరాయనగర్ పరిధిలో ప్రస్తుత కూటమి ప్రభుత్వము కొత్త మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మన పార్టీ చేపట్టిన "కోటి సంతకాల సేకరణ కార్యక్రమం డి సి గోవిందరెడ్డి ఎమ్మెల్సీ బద్వేల్ ఎమ్మెల్యే సుధా సూచనల మేరకు పట్టణాధ్యక్షులు సుందర రామిరెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు ప్రైవేటీ కరణ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందదని అదేవిధంగా లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకొని మన ఆరోగ్యాలను బాగు చేసు కోవలెను అని పరిస్థితి ఏర్పడుతుందని వారు తెలిపారుఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ అంబవరం భాస్కర్ రెడ్డి గారు, కౌన్సిలర్ దుద్దు కూరు సత్యనారాయణ గారు, జిల్లా కార్యదర్శి మరియు 15,16,17,19 వార్డుల అబ్జర్వర్ తోటా నాగేశ్వరరావు గారు, బూత్ కన్వీనర్ బుజ్జి, సోమేశుల నరసింహులు, దుద్దుకూరు శ్రీను, ఏకావత్తుల రామ్ కుమార్, గుజ్జు ఓబులయ్య, కే నరసింహులు, కే. పెద్దన్న పి. గురవయ్య, జి బాల ఆంజనేయులు, పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలను నిర్మూలిద్దాం దేశఅభివృద్ధికి తోడ్పడుదాం

## ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ భూమిరెడ్డి రవికల్యాణ్




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరులోని శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్వీ సురేష్, వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవికళ్యాణ్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన కల్పిస్తూ శెట్టివారిపల్లి గ్రామంలో 60 మంది విద్యార్థులతో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రత్యేక శిబిరం ఐదవ రోజు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవికళ్యాణ్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమాన్ని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, ప్రజలలో అవగాహన పెంచుతూ మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం దేశ అభివృద్ధికి తోడ్పడుదామంటూ కరపత్రాలు పంచడం జరిగింది.అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం గురించి విద్యార్థులకు వివరంగా వివరించడం జరిగింది. గ్రామ ప్రజలు ప్రతిజ్ఞ చేయించి. మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామ్యం అవుదామని. వీటి వాడకం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండి నాతోపాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా కృషి చేయాలని డ్రస్సు అమ్మకం కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తానని డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంకల్పంతో భాగస్వామ్యం అవుతానని ప్రజలు మరియు విద్యార్థులు ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అహల్య భాయ్, గంగారపు చంద్రశేఖర్, టిడి శామీర్, వీర ప్రసాద్, రామసుబ్బన్న అతి దుర్గా పాల్గొన్నారు.

# ఆర్ఎంపీలకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆదేశాలు

## ఆర్ఎంపీ డాక్టర్లు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గం లో ఆర్ఎంపి డాక్టర్లు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని ఆరోగ్య శాఖ అధికారులు ఆదేశాలు జాతి చేశారు. ఈ సందర్భంగా పులివెందుల పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పులివెందుల డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్వో ఖాజా ఆర్డీవో చిన్నయ్య లు అన్నారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ఆర్ఎంపీ డాక్టర్లు ఇంజక్షన్లు క్యాన్ లా ఉపయోగించడం ఇతర వ్యవహారాల్లో జోక్యం చేసుకోకూడదు అని తెలిపారు.అలా ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వైద్యాధికారులు హెచ్చరించారు.కొంతమంది ఆర్ఎంపీలు ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని వారన్నారు.కనీసం పదవ తరగతి కూడా చదవని వారు తెలిపారు. ఇవాళ మెడికల్ రంగంలోనూ.. అటు వైద్యరంగంలోనూ ఇష్టానుసారంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని వారన్నారు. అలాంటి వారు ఎవరైనా ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. మరి కొంతమంది ఆర్ఎంపీ డాక్టర్లు సెలైన్ బాటిళ్లు పెట్టడం కూడా జరుగుతుందన్నారు. కొంతమంది ఆర్ఎంపీ డాక్టర్లు అబార్షన్లు కూడా చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని వారు అన్నారు. అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. కేవలం ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలన్నారు.కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారులు, పాల్గొన్నారు.

# మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతం



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠంలోని స్థానిక వేమారెడ్డి సత్రం లో చెకుముకి మండల స్థాయి పరీక్ష లను మంగళవారం నిర్వహించారు. ముందుగా ప్రశ్నాపత్రాలను మండల విద్యాశాఖ అధికారి పుల్లయ్య, పూర్వ ఉపాధ్యాయులు చింత రామి రెడ్డి, లెక్చలర్ సుబ్బారెడ్డి గార్ల చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. సమాజంలో మూఢనమ్మకాలను నిర్మూలించడమే జన విజ్ఞాన వేదిక ప్రధాన ఆశయమని వక్తలు పేర్కొన్నారు. శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి దేశాన్ని అభివృద్ధి దిశలో నడపడానికి తమ వంతు కృషి చేయాలని అందరికీ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల నుండి విద్యార్థులు ఈ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్నారు. ఎనిమిది, తొమ్మిది, పది తరగతుల విద్యార్థులను గ్రూపు గా సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఇందులో అత్యధిక మార్కులు సాధించిన మొదటి ముగ్గురు విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ప్రభుత్వ స్కూల్ నుండి మొదటి విజేతలు మల్లెపల్లె హై స్కూల్ టీం సంతోష్ కుమార్ రెడ్డి, అజయ్ బాబు, ఉమా మహేష్, రెండవ విజేతలు బిఆర్ అంబేద్కర్ హై స్కూల్ టీం నుండి పార్థసారథి, బాల నరసింహులు, కార్తీక్, మూడవ విజేతలు మహా గురుకులం హైస్కూల్ టీం నుండి మణికంఠ, అజయ్ కుమార్, మహిమ శేఖర్ లు విజేతలుగా నిలిచారు.ప్రైవేట్ స్కూల్ నుండి మొదటి విజేతలు దీప్తి హై స్కూల్ టీం నుండి కీర్తన్, వసంత, సుశాంత్ లు రెండవ బహుమతి విజేతలు లిఖిత హై స్కూల్ టీం నుండి నిత్య, తేజ రెడ్డి, యజ్ఞప్రియ, మూడవ బహుమతి విజేతలు వరుణ్ హై స్కూల్ టీం నుండి వాసవి, గంగోత్రి, కళ్యాణి లు విజేతలుగా నిలిచారు.పూర్వ ఉపాధ్యాయులు చింత రామి రెడ్డి, లెక్చలర్ సుబ్బారెడ్డి ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి గండి సునీల్ కుమార్, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు రత్నం, మల్లెపల్లి హైస్కూల్ ఉపాధ్యాయులు సలీం ల చేతుల మీదుగా విజేతలకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వపు ఉపాధ్యాయులు, ప్రస్తుత భీమారెడ్డి సత్రం మేనేజర్ బండి లక్ష్మీ మల్లారెడ్డి, జన విజ్ఞాన వేదిక మండల నాయకులు ఓబులేష్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు అరవింద్, దేవా, వరుణ్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రణయ్, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణపై ముక్తకంఠంతో ఖండించాలి

## - ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీ



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణపై ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాల్సిన ఆవశ్యకత ఉందని ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీ అన్నారు. మంగళవారం వైసిపి అధిష్టానం ఆదేశాల మేరకు స్థానిక ఎస్సీ కాలనీలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పేదల సంక్షేమం కోసం గత వైసిపి ప్రభుత్వంలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశారని, వీటికి విరుద్ధంగా టిడిపి కూటమి ప్రభుత్వం ప్రైవేట్ పరం చేయాలనుకోవడం శోచనీయం అని ఎంపిపి అన్నారు. వీటిని ప్రజలు ఖండిస్తునట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకుడు రామచంద్రారెడ్డి, ఎస్సీ సెల్ కన్వీనర్ జయరాం, నాయకులు లక్ష్మి నారాయణ, బాబాఫకృద్దీన్, రామాంజీ, శ్రీరాములు, గంగులయ్య, ఆంజనేయులు, బాబు, సాయి, విష్ణువర్ధన్, కొండయ్య పాల్గొన్నారు.

# నేడు పుష్పగిరిలో కార్తీక పౌర్ణమి వైభవం

ఆంధ్ర అరుణగిరిగా ప్రసిద్ధి చెందుతున్న పుష్పగిరిలో - కార్తిక దీపోత్సవం

నేడు పౌర్ణమి రాత్రి వెండి కాంతిలో - భూలోక స్వర్గంల పుష్పగిరి

కార్తికపౌర్ణమిలో-వైద్యనాథేశ్వరుడు చెన్నకేశవ స్వాములకు వేలాది భక్తులు పూజలు..

దక్షిణ కాశీ పుష్పగిరి వెలుగుల్లో ఆధ్యాత్మిక కాంతి..

జ్వాలాతోరణం గంగా హారతి భక్తి జ్యోతులతో పుష్పగిరి..

కార్తిక పౌర్ణమిలో - వేలాది భక్తులు గిరి ప్రదక్షణలో..

పుష్పగిరి ఐదు నదుల సంగమం వద్ద భక్తితో దీప దానాలు..

సాయంత్రం 6 గంటలకు జ్వాలా తోరణం, గంగా హారతి..

వైద్యనాధశ్వరుడు చెన్నకేశవ స్వాములు ఆలయాల్లో ప్రత్యేక పూజలు..

పౌర్ణమి రాత్రి వెండి కాంతిలో - భూలోక స్వర్గంలో పుష్పగిరి

పుష్పగిరి విశిష్టతను భక్తులకు వివరించనున్న అర్చకులు..

భక్తుల కోసం ఆహారం వైద్య సేవలు భద్రతా ఏర్పాట్లు సిద్ధం

ఈవో శ్రీనివాసులు పర్యవేక్షణలో..



**వల్లూరు మేజర్‌న్యూస్:** పుణ్యక్షేత్రమైన పుష్పగిరి నేడు కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తిశ్రద్ధలతో కళకళలాడనుంది, భారతదేశంలో రెండవ దక్షిణ కాశీ గా పేరుగాంచిన వల్లూరు మండల పరిధిలోని ఈ పుష్పగిరి తీర్థక్షేత్రంలో నేడు జరిగే కార్తీక దీపోత్సవం, గిరి ప్రదక్షిణ, జ్వాలతోరణం, గంగా హారతి వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలతో వైభవంగా కొనసాగనుంది, పుష్పగిరి పుణ్యక్షేత్రం ప్రాచీన కాలం నుంచీ పవిత్ర తపోభూమిగా ప్రసిద్ధి చెందింది, ఇక్కడ శ్రీ చక్ర సమేత కామాక్షి వైద్యనాథేశ్వర స్వామి ఆలయం కింద గ్రామంలో, శ్రీ రాజ్యలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి ఆలయం కొండపై ఉంది, ఒకే స్థలంలో శైవ, వైష్ణవ సంప్రదాయాల సమన్వయం ఉండటంతో పుష్పగిరి ఆధ్యాత్మికంగా విశిష్ట స్థానం సంపాదించింది, ఇది భారతదేశంలోనే ఐదు పవిత్ర నదులు పెన్నా, పాపాగ్ని, కుమ్మోద్వతి, చిత్రావతి, మాండవ్య కలిసే ప్రదేశం, ఈ నదుల సంగమం పుణ్యక్షేత్రానికి అసాధారణ మహిమను అందిస్తుంది, ఇక్కడ స్నానం చేయడం, దీపదానం చేయడం వలన పాపాలు నశించి, అనేక పుణ్యఫలాలు లభిస్తాయని విశ్వాసం, నేడు తెల్లవారుజామున నుంచే భక్తులు కుటుంబ సమేతంగా పుష్పగిరికి చేరుకుంటారు, భక్తులు మొదట కింద ఉన్న వైద్యనాథేశ్వర స్వామిని దర్శించి, అనంతరం కొండపై చెన్నకేశవ స్వామిని దర్శించి, కాయకర్పూరం చెల్లించి పూజలు చేస్తారు తరువాత వారు గిరి ప్రదక్షిణలో పాల్గొంటారు, నది తీరాల్లో భక్తులు మట్టితో గౌరమ్మను ఏర్పాటు చేసి, పసుపు, కుంకుమ, అగరబత్తులు, దీపాలతో పూజలు చేసి, అనంతరం నదిలో దీపాలను వదిలి కార్తీక దీపదానం జరపనున్నారు, సాయంత్రం ఐదు నదుల సంగమం తళతళలాడుతూ భక్తి దీపాలతో వెలుగొందనుంది, జ్వాలతోరణం మరియు గంగా హారతి ప్రధాన ఆకర్షణలు, సాయంత్రం 6 గంటలకు శ్రీ పుష్పగిరి తీర్థక్షేత్ర ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కొండపైన జ్వాలతోరణం వెలిగించనున్నారు, ఈ కార్యక్రమానికి సమితి అధ్యక్షుడు సట్టి భారవి ఆధ్వర్యం వహించనున్నారు, జ్వాలతోరణం పుష్పగిరి పర్వతాల మధ్య ప్రకాశిస్తూ ఆధ్యాత్మిక కాంతిని విరజిమ్మనుంది, అదేవిధంగా బ్రాహ్మణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాకట బాలకృష్ణ బసిరెడ్డి మరియు వారి సభ్యులు ఐదు నదుల సంగమంలో గంగా హారతి నిర్వహించనున్నారు, వారణాసి కాశీలో జరిగే గంగా హారతిని స్ఫూర్తిగా తీసుకుని పుష్పగిరి నదీ తీరంలో దీపాలతో అద్భుత దృశ్యాన్ని సృష్టించనున్నారు, వేలాది భక్తులు పాల్గొననున్న నేపథ్యంలో అన్ని సన్నాహాలు పూర్తయ్యాయి, దేవాదాయ శాఖ ఈవో శ్రీనివాసులు పర్యవేక్షణలో భక్తుల కోసం అల్పాహారం, భోజనం, సాయంత్రం అల్పాహారం వంటి ఆహార వసతులు ఏర్పాటు చేశారు, భద్రతా పరంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె. రోషన్, ఎస్ఐ పెద్ద ఓబన్న ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టారు, వైద్య సిబ్బంది కూడా అందుబాటులో ఉంచబడ్డాయి, పుష్పగిరి పేరుకి కూడా ఒక విశిష్టమైన కథ ఉంది, పురాణాల్లో దేవతలు పుష్పాలతో యజ్ఞం చేసిన స్థలమని, అందుకే దీనికి పుష్పగిరి అనే పేరు వచ్చిందని చెబుతారు, ఇక్కడ శివుడు వైద్యనాథేశ్వరుడిగా, విష్ణువు చెన్నకేశవుడిగా భక్తులకు దర్శనమిస్తారు, శివ–విష్ణు ఐక్యతకు ఇది ప్రతీకగా భావిస్తారు, భక్తులందరికీ అర్చకులు, పండితులు పుష్పగిరి చరిత్రను వివరించి, ఈ తీర్థంలో స్నానం చేయడం, దీపదానం చేయడం వల్ల లభించే పుణ్యఫలాలను వివరిస్తారు, నేడు పౌర్ణమి రాత్రి పుష్పగిరి ఆకాశం వెండి కాంతితో, నదీ తీరాలు దీపాలతో ప్రకాశించబోతున్నాయి, జ్వాలతోరణం వెలుగులో కొండ శిఖరాలు, ఐదు నదుల సంగమం, భక్తుల దీపదానాలు అన్నీ కలిసి పుష్పగిరిని భూలోక స్వర్గంలా మార్చనున్నాయి, భక్తులు కుటుంబ సమేతంగా దీపాలను వదిలి, దేవతలకు హారతులు ఇస్తూ ఆయురారోగ్యాలు, కుటుంబ శ్రేయస్సు కోరుకుంటారు, ఈ క్షణం ఆధ్యాత్మిక ఆనందం, భక్తి పరవశం, విశ్వాసం సమ్మిళితంగా పుష్పగిరిలో ప్రతిధ్వనించనుంది, దక్షిణ కాశీ పుష్పగిరి నేడు భక్తి జ్యోతులతో వెలిగిపోనుంది, జ్వాలతోరణం, గంగా హారతి, గిరి ప్రదక్షిణలతో కార్తీక పౌర్ణమి వైభవంగా సాక్ష్యమవబోతోంది, ఈ పుణ్యక్షేత్రమైన పుష్పగిరిలో వేల సంఖ్యలో పాల్గొంటున్న భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈవో శ్రీనివాసులు తెలియపరిచారు..



## రైతుల భూములను ఆక్రమిస్తున్నట్టు తాసిల్దార్‌కు వినతి పత్రం



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని లింగాల టిడిపి మండల అధ్యక్షుడు ఎమ్మనూరు విశ్వనాథరెడ్డి, మరియు రేషన్ డీలర్ల నాయకుడు గంగిరెడ్డి చిన్నకోడాల గ్రామంలో ని ప్రభుత్వం నిరుపేదలకు అందించిన డీకేటి భూములు అక్రమాలకు గురి అవుతున్నాయని మంగళవారం ఆ గ్రామ సంబంధిత రైతులు కలిసి డిప్యూటీ తాసిల్దార్ నరేంద్రకు వారు వినతి పత్రాన్ని అందించారు. అదే గ్రామానికి చెందిన విమలాదేవి అనే మహిళ జెసిపి యంత్రాలతో వారం రోజులుగా పొలాలను చదును చేస్తున్నారని తెలిపారు. వారిని ప్రశ్నించినందుకు తమపై దౌర్జన్యంగా దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సర్వే నెంబర్ 347, 405,నుంచి 409, సర్వే నంబర్లు వరకు 35 ఎకరాల భూమిని ఆక్రమించుకున్నారని వాటిని వెంటనే అడ్డుకొని తమ భూములను కాపాడాలని వారు కోరారు. ఈ విషయమై వెంటనే డిప్యూటీ తాసిల్దార్ చదురు చేస్తున్న జెసిపి యంత్రాలను వెనక్కి పంపించినట్టు ఆయన తెలిపారు. వారి భూములను ఎవరు ఆక్రమించకుండా సర్వే చేసి బోర్డు ఎస్ ఏర్పాటు చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో హేమలత, ప్రసాద్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం

### పెండ్లిమర్రి ఎస్సై మోహన్ కుమార్ గౌడ్



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన పెండ్లిమర్రిలో ఎస్సై మోహన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో , ఉన్నతాధికారుల సూచనల మేరకు మంగళవారం నాడు సైబర్ మోసాలు, కొత్త క్రిమినల్ చట్టాలు, ఆర్థిక నేరాలు, బాల్య వివాహాలు,, మహిళలపై నేరాలు, చట్టం మరియు, ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

## చెకుముకి సైన్స్ టాలెంట్ పోటీల్లో జిల్లాస్థాయికీ ఎంపిక

### చదువుతో పోటీల్లో రానించడంపై హర్షణీయం
### కరస్పాండెంట్ బంద్రెడ్డి చక్రపాణిరెడ్డి




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** చెకుముకి సైన్స్ టాలెంట్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జిల్లాస్థాయికీ ఎంపికైనట్లు శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బంద్రెడ్డి చక్రపాణిరెడ్డి వెల్లడించారు. మంగళవారం ఆ పాఠశాల ఆవరణలో విజేతలుగా నిలిచిన విధ్యార్థుల పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ పోటీలు జరిగాయని, ఈ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు పాల్గొని, అధ్భుతమైన ప్రదర్శన ద్వారా అందరి ప్రశంసలు పొందారన్నారు. అలాగే విధ్యార్థులు చదువుతో పాటు వివిధ పోటీల్లో రానించడం హర్షణీయం అని అన్నారు. పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని అనుకున్న విజయాన్ని సొంతం చేసుకోవచ్చున్నారు. ప్రతి రంగంలో తమ ప్రతిభను నిరుపిస్తూ పాఠశాల పేరు ప్రఖ్యాతలను పెంపోందిస్తున్నారని తెలిపారు. ఈ విజయం ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకార ఫలితమే అన్నారు. జిల్లాస్థాయి పోటీల్లో కూడా మరింత ప్రతిభ చూపాలని విధ్యార్థులను ప్రోత్సాహం అందించారు. మొదటి స్థానాల్లో ఎస్.ప్రణవ్, సి.రెడ్డి సుహాన, బి.శ్రీమహిత, ద్వితీయ స్థానాల్లో డి.వి.బాలక్రిష్ణా, ఎస్.సనా సమ్రా, కె.గౌతమ్ కుమార్ లు నిలిచారు. వీరందరూ జిల్లాస్థాయికీ ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్య, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసి, అభినందించారు.

## నేడుశ్రీ దుర్గ మల్లేశ్వర స్వామి దేవస్థానం నందు కోటి దీపోత్సవ కార్యక్రమం



**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేల్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో వెలిసి ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానమునందు కోటి దీపోత్సవ కార్యక్రమాని ఆలయ ప్రధాన అర్చకులు ప్రదీప్ కుమార్ శర్మ ఆధ్వర్యంలోనిర్వహిస్తున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు వడ్లపూడి నాగభూషణం దరిశా సుబ్బరాజా పద్ధతి చంద్రశేఖర్ అశోక్ రెడ్డి, మనోహర్ రెడ్డి తదితర కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి బద్వేల్ పట్టణ పరిసర ప్రాంతాల్లో ఉన్న భక్తులు పాల్గొని కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అదేవిధంగా కార్యక్రమం సందర్భంగా అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో దర్శన భాగ్యం కలిగిస్తుందన్నారు. సాయంత్రం ఐదు నుంచి 6 లోపల ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అనంతరం మహిళలచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తునామనీ వారుతెలిపారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com

గత 19 సంవత్సరాలుగా దిగ్విజయంగా నడుపబడుతున్న నేటి దినపత్రిక సూర్యకు విలేకరులు కావలెను.

కడప జిల్లా : జమ్మలమడుగు, పెద్దముడియం, మైలవరం, తొండూరు, చక్రాయపేట, వి.ఎన్.పల్లి, గోపవరం

సంప్రదించాల్సిన నెంబర్లు :

9985763242, 8885763242,

# పేద విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడవద్దు

**- మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి - ప్రైవేటు పరం చేస్తే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అడ్డుకుంటాం - పులివెందుల వైద్య కళాశాల కోసం ఆమరన నిరాహార దీక్ష చేస్తాము - పులివెందుల సమస్యలను గాలికి వదిలేసిన పులివెందుల నియోజకవర్గ ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ - ఆర్డీవోకు వినతి పత్రం ఇచ్చిన ధ్రువ కుమార్ రెడ్డి**





**పులివెందుల మేజర్‌న్యూస్ :** మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడవద్దని, పులివెందుల కాంగ్రెస్ పార్టీనియోజకవర్గ ఇన్చార్జ్ మూలం ధ్రువకుమారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆర్డిఓ చిన్నయ్యకు వినత పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయాలన్న ఆలోచన విధానాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరిం చుకో వాలని, లేదంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం తప్పదన్నారు. ప్రభుత్వం పేద మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తుపై దెబ్బకొట్టేందుకు చూస్తుందన్నారు. గత ప్రభుత్వంలో 17 మెడికల్ కాలేజీలు మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్మలాలు చేపడితే, అందులో పూర్తయిన వాటికి పరిగణలోకి తీసుకొని మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నడపాలన్నారు. మెడికల్ కాలేజీకి వచ్చిన షీట్లను చంద్రబాబు నాయుడు వెనుక పంపించడం దారుణం అన్నారు. పేద మధ్య తరగతి విద్యార్థులు కోట్ల రూపాయలు పెట్టి ఏ విధంగా చదువుకుంటారని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పులివెందుల పట్టణం అద్యక్షులు బోనాల ఖాదర్ వల్లి, పులివెందుల మండలాధ్యక్షులు శివ కళ్యాణ్ రెడ్డి, లింగాల మండల అద్యక్షులు శివశంకర్ రెడ్డి, పులివెందుల నియోజ కవర్గ మైనారిటీ సెల్ అద్యక్షులు అబ్దుల్, పులివెందుల పట్టణం మహిళ అద్య క్షురాలు విజయ, మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మాబు,నాయకులు బద్రీ నాథ్,రాఘువయ్య,రవీంద్రనాథ్ రెడ్డి,కడప జిల్లా ఉపాద్యక్షులు సుబ్ర హ్మణ్యం,తుపాకుల సాయి కుమార్ రెడ్డి, తదితర కాంగ్రెస్ నాయకులు పాలుగొన్నారు

# కార్తీక పౌర్ణమి విశిష్టత నేడు కార్తీక పౌర్ణమి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** విష్ణుదేవుడితో సమానమైన దేవుడు లేడు. గంగతో సమానమైన తీర్థం లేదు' అని పురాణోక్తి. ఆధ్యాత్మిక సాధనకు పేరొందిన కార్తిక మాసం అత్యంత పవిత్రం, మహిమాన్వితమని భక్తుల విశ్వాసం. ఇది శివకేశవులకు ప్రీతిపాత్రమైన మాసంగా చెబుతారు. పూర్ణిమ తిథి కృత్తికా నక్షత్రంతో కలిసినప్పుడు కార్తిక మాసం అవుతుంది. ఈ ఏడాది నవంబర్ 5 (బుధవారం) కార్తిక పూర్ణిమ. పంచమ వేదాంగమైన ప్రాచీన సూర్య సిద్ధాంత పంచాంగ గణిత రీత్యా పూర్ణిమ నవంబర్ 5, 2025 30 ఘడియల 48 విఘడియలు అనగా బుధవారం సాయంత్రం 6.35 గంటల వరకు ఉంది. ఈ పూర్ణిమ సందర్భంలో చంద్రుడు భూమికి అత్యంత దగ్గరగా ఉంటాడు. చంద్రుడు మనః కారకుడు. చంద్రకిరణాలు అమితంగా భూమిపై,నీటిలో పడటం వల్ల మనసు ప్రశాంతముపుతుంది. ఈ పూర్ణిమ సందర్భంలో చంద్రుడు భూమికి అత్యంత దగ్గరగా ఉం టాడు. చంద్రుడు మనః కార కుడు. చంద్ర కిరణాలు అమితంగా భూమి పై, నీటిలో పడటం వల్ల మనసు ప్రశా ంతమవుతుంది. ఏడాది మొత్తంలో మనం చేసే స్నానాల్లో 'కార్తిక' స్నానం విశేషమైంది. కార్తిక పౌర్ణమి రోజు ఆచరించాల్సిన విధులు శాస్త్రస మ్మతంగా అత్యంత పుణ్యప్రద మైనవిగా పేర్కొంటారు.

# భూమాత రక్షణ ద్వారా ఎరువుల వినియోగం పైన అవగాహన కార్యక్రమం

**- ఎరువుల వినియోగాన్ని తగ్గించండి. - విచక్షణారహితంగా ఎరువులు వాడకం మానవాళి మనుగడకే ముప్పు - వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి.**




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో ఎరువుల విక్రయదారులు, రైతులు ,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతు సేవా కేంద్రాల సిబ్బందితో భూమాత సంరక్షణ కార్యక్రమంలో భాగంగా ఎరువుల వినియోగం పైన స్థానిక మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి మాట్లాడుతూ విచక్షణారహితంగా ఎరువులు వాడకం ద్వారా మానవాళి మనుగడకే ముప్పు ఏర్పడిందని కావున రైతులు శాస్త్రవేత్తలు నిర్దేశించిన మోతాదుకు సరిపడా ఎరువుల వాడాలని పంటల వారీగా కేటాయించిన నిధులను అవసరమైన దశలలో వినియోగించినట్లయితే తద్వారా సరైన దిగుబడులు సాధించవచ్చని ఆయన రైతులను ఉద్దేశించి తెలిపారు.అదేవిధంగా ఎరువుల విక్రయ దారులను ఉద్దేశించి రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచుకోవాలని అవసరమైన మోతాదుకు సరిపడా ఎరువులు మాత్రమే అందజేయాలని తెలియజేశారు. పులివెందుల వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ భూమాత రక్షణ కార్యక్రమంలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా ఎరువుల వినియోగాన్ని మరియు అవసరమైన మేరకు మాత్రమే ప్రోత్సహించే దిశగా ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయి అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఎరువుల సబ్సిడీ కొరకై దేశవ్యాప్తంగా 1,50,000 కోట్ల రూపాయలు నిధులు కేటాయిస్తుందని రైతులు విచక్షణారహితంగా ఎరువులు వాడకం ద్వారా భూ మాత రక్షణ కరువైందని తద్వారా మనుషుల ఆరోగ్యం అనారోగ్యంగా మారుతుందని శాస్త్రవేత్తలు నిర్దేశించిన మోతాదులో ఆయా పంటలలో వినియోగం జరగాలని దీనిపైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని డివిజన్ పరిధిలోని ఎరువుల విక్రయదారులకు తెలియజేశారు అదేవిధంగా రైతులు పండించే పంటలకు మోతాదుకు మించి ఎరువులు వాడినట్లయితే ఎటువంటి ప్రయోజనం జరగదని తద్వారా రైతులకు పెట్టుబడి పెరుగుతుందని అదేవిధంగా ప్రభుత్వానికి సబ్సిడీ కొరకై కేటాయించిన నిధులు పెరుగుతాయని అదే విధంగా ఎరువులు విక్రయిదారులు రైతులకు ఇచ్చే ఎరువులను బయోమెట్రిక్ అథెంటికేసన్ ద్వారా కావాల్సిన రైతులకు అవసరమైన మోతాదుకు మాత్రమే ఎరువులు అందజేయాలని వాటికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఎరువుల డీలర్స్ ను ఉద్దేశించి తెలిపారు. అదేవిధంగా ఎరువుల వినియోగాన్ని తగ్గించి భూమాత ను రక్షించాలని రైతులను ఉద్దేశించి తెలిపారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటల యాజమాన్య పద్ధతులు మరియు ఆచరించవలసిన విషయాలను క్లుప్తంగా వివరించడం జరిగింది తద్వారా రైతులకు పెట్టుబడి తగ్గి ఆదాయం పెంచే దిశగా రసాయనిక ఎరువుల వాడకాన్ని పూర్తిగా తగ్గించే దిశగా రైతులకు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి మరియు రైతు సేవా కేంద్రాల సిబ్బందికి తెలియజేయడం జరిగింది.అదేవిధంగా ప్రకృతి వ్యవసాయం ద్వారా వంటలు పండించిన రైతుల ద్వారా వారు సాగు చేసే వ్యవసాయ విధానాలు పద్ధతుల గురించి ఇతరులకు పూర్తి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్య క్రమంలో లింగాల మండలం వ్యవసాయ అధికారి రమేష్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎరువుల వికయదారులు రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# చెకుముకి మండల ఫస్ట్ శ్రీ విద్యాధరి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పులివెందులలోని గర్ల్స్ హైస్కూల్లో జరిగిన చెకుముకి సైన్స్ టాలెంట్స్ పరీక్ష లో శ్రీ విద్యాధరి చిన్నారులు మొదటి బహుమతిని సాధించి మండల స్థాయిలో విన్నర్స్ గా నిలిచారు. ఈ పోటీలో పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి స్థానంలో నిలిచిన శ్రీ విద్యాధరి చిన్నారులకు మెమొంటోను ఎంఈఓ 2 రామానాయుడు అందజేశారు. ఈ విద్యార్థులు నవంబర్ 24న కడపలో జరిగే జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొనబోతున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పని చేస్తున్న సెక్యూరిటీ వారికి గత ఐదు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలి.**

## సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న సెక్యూరిటీ ఇతర కార్మికులకు గత ఐదు నెలలగా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు గురవు తున్నారని, తక్షణమే పెండింగ్లో ఉన్న 5 నెలల వేతనాలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, ఆప్కాస్ రాష్ట్ర కార్యదర్శి వెంకట సుబ్బయ్య ,ఆప్కాస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రవి ,పవన్ లు ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ తెలిపారు .ముఖ్యంగా ఏజెన్సీ వారు కార్మికులకు వేతనాలు ఇవ్వడంలో ఆలస్యం చేయడం సరైనది కాదని తెలిపారు ఏజెన్సీ పరిధిలో నడుస్తున్న సేవా సుప్రీం యాజమాన్యం వేతనాలు ఇవ్వకుండా కాలయాపన చేసి, కార్మికుల కుటుంబాలను అతలాకుతలం చేయడం దారుణం అని తెలిపారు. కొత్త అగ్రిమెంట్ ప్రకారం 18600/ ఇవ్వాల్సి ఉండగా కేవలం 7 వేల నుంచి 8000 /వేలు మాత్రమే ఇవ్వడంలో అంతర్యం ఏమిటని తెలిపారు. కార్మికుల శ్రమను కొల్లగొట్టి, కార్మికులకు ఇవ్వాల్సినటువంటి వేతనాలు ఇవ్వకపోవడం దారుణం అని తెలిపారు. ఇలాంటి సేవా సుప్రీం ఏజెన్సీని బ్లాక్ లీస్టులో పెట్టి, తక్షణమే పెండింగ్లో ఉన్న ఐదు నెలల వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందులో పనిచేస్తున్న శానిటేషన్ ఇతర కార్మికుల పరిస్థితి ఈ విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు దీని పైన విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పచ్చదనం ప్రకృతికి అందం మంచితనం మనిషికి ఆనందం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులలోని మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ వన్ స్పెషల్ క్యాంపు డే-6 జిల్లా పరిషత్ ఉర్దూ హై స్కూల్ ఇస్లాంపురం నందు ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ యు.శ్రీనిత, జన విజ్ఞాన వేదిక జాతీయ కార్యదర్శి పి. సనాపుల్ల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం పై నిర్వహించడం జరిగినది. ఈ క్యాంపులో ఆర్డీవో జి.చిన్నయ్య మాట్లాడుతూ జన్మంతా మోసే నేలతల్లి రుణం ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేం,చిన్న చిన్న మొక్కలు నాటి నేలమ్మ ఆయుస్సును కాపాడి కొంచెం అయినా రుణం తీర్చుకోవాలి.అలాగే వాలంటీర్లను ఉద్దేశించి సమాజ సేవ చేయడంతో పాటు విద్యలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలియజేశారు.మున్సిపల్ చైర్మన్ వి.వరప్రసాద్ మాట్లాడుతూ ఎప్పుడైనా వర్షం ఎక్కడ నుండి కురుస్తుంది అని పిల్లలు అడిగితే ఆకాశం నుండి కురుస్తుంది అని కాకుండా మనము ఒక మొక్క నాటితే ఒక చుక్క వర్షం వస్తుందని తెలియజేశారు పి సనాపుల్ల మాట్లాడుతూ చెట్లు నాటుదాం పచ్చదనాన్ని పెంచుదాం,చెట్టు లేకపోతే మనం లేము మనము లేకపోయినా చెట్లు ఉంటాయి అని తెలియజేశారు.డాక్టర్ యు.శ్రీనిత మాట్లాడుతూ ఇంటికి ఒక చెట్టు మనిషికి ఒక మొక్క నాటుదాం,హాయిగా స్వచ్ఛమైన గాలిని పీల్చుదాం.చెట్టు నాటుదాం కాలుష్యాన్ని నివారిద్దాం అని వివరించారు. అనంతరం ఉర్దూ హైస్కూల్ ఆవరణంలో మొక్కలు నాటడం జరిగినది.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుదాం అని ప్రతిజ్ఞ చేశారు.స్కూల్ విద్యార్థులకు చుట్టుపక్కల ప్రజలకు మొక్కల ఆవశ్యకత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ ఆఫీజుల్ల, ప్రధానోపాధ్యాయులు బి.సుధాకర్ రెడ్డి వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి.బాల నారాయణ,యునెస్, లలిత,సువర్ణ వార్డ్ కౌన్సిలర్స్ కిషోర్ ఇతర అధ్యాపకులు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతం



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండల స్థాయిలో మంగళవారం జరిగిన చెకుముకి సైన్సు సంబరాలు విజయవంతంగా ముగిశాయని జనవిజ్ఞాన వేదిక పోరుమామిళ్ల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గురయ్య, ఖాసీంవల్లి తెలిపారు. పోరుమామిళ్ల మండలం నుండి 14 టీములు ఈ పరీక్షలో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభ చూపారు. ప్రభుత్వ పాఠశాలల విభాగం నుండి ఓ.ఎల్.ఎఫ్ బాలికల ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం, ప్రైవేటు పాఠశాలల విభాగం నుండి శ్రీ వెంగమాంబ హైస్కూల్ లు ప్రథమ స్థానం సాధించారు. ఈ రెండు పాఠశాలలు జిల్లా స్థాయిలో జరిగే చెకుముకి సైన్స్ సంబరాలకు అర్హత సాధించాయన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇబ్రహీం ముఖ్య అతిథిగా పాల్గొని గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్లు, మెడల్స్, చెకుముకి పుస్తకాలతో పాటు మెమొంటోలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన చుట్టూ నెలకొని ఉన్న మూఢ నమ్మకాలను ఎదిరించి సమాజాన్ని చైతన్య వంతం చేయడానికి తన వంతు కృషి చేస్తున్న జనవిజ్ఞాన వేదికకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగరాజు, ప్రసాద్, పుల్లయ్య, శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖాజీపేట చెకుముకి పరీక్షల్లో మండల స్థాయి విజేతలు ఎంపిక



**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాలు–మండల స్థాయి పరీక్షలు మంగళవారం ఖాజీపేట మండలంలోని సాయిబాబా ఆలయంలో జరిగాయి. చెకుముకి పరీక్షల్లో విజయం సాధించిన విద్యార్థులకు ఎంఈఓ స్వర్ణలత చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఎంఈఓ స్వర్ణలత మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి పోటీ పరీక్షల్లో పాల్గొని మరెన్నో బహుమతులు సాధించాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.చెకుముకి పరీక్షల్లో మొత్తం 11 టీములు పాల్గొన్నాయి. ప్రైవేట్ పాఠశాలల విభాగంలో రెయిన్‌బో హై స్కూల్ ప్రథమ స్థానం, సాయి తేజ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ద్వితీయ స్థానం, సాయి కృప ఇంగ్లీష్ మీడియం స్కూల్ తృతీయ స్థానం గెలుచుకున్నాయి.ప్రభుత్వ పాఠశాలల విభాగంలో మోడల్ స్కూల్ ప్రథమ స్థానం, జెడ్పీ హై స్కూల్ అప్పనపల్లి ద్వితీయ స్థానం, జెడ్పీ బాయ్స్ హై స్కూల్ ఖాజీపేట తృతీయ స్థానం సాధించాయి.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు అభినయ్, చరణ్, సాగర్, టీచర్లు పాల్గొన్నారు.

## పచ్చదనంపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ప్రత్యేక శిబిరం




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** కోటిరెడ్డి మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం నాలుగవ రోజు కార్యక్రమంలో భాగంగా నాగరాజుపేట ప్రాంతంలో చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు, ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి. శచీదేవి ఆధ్వర్యంలో వాలంటీర్లు నాగరాజుపేట కాలనీలో చెట్ల పెంపకం పై ప్లకార్డులు ప్రదర్శిస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా వాలంటీర్లు ప్రాంత ప్రజలకు విరివిగా చెట్లు నాటమని, తద్వారా కాలుష్యాన్ని అరికట్టి పర్యావరణాన్ని రక్షించవచ్చని తెలిపారు, చెట్లు నాటడం ద్వారా భూతాపాన్ని తగ్గించి ఉష్ణోగ్రత పెరగకుండా నిరోధించవచ్చని అవగాహన కల్పించారు, వాలంటీర్లు ఉత్సాహంగా వివిధ రకాల పూల, నీడ చెట్లను కాలనీ వాసులకు అందించడమే కాకుండా మునిసిపల్ హై స్కూల్ ప్రాంగణంలో కూడా చెట్లనునాటారు, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి.శచీదేవి పాల్గొన్న విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీంభాష అభినందించారు..

# శ్రీ రామాపురం మహా పుణ్యక్షేత్రంలో 6న కోటి మహా దీపోత్సవం

### కార్తికేయని రూపంలో వెలిసిన నిత్య కళ్యాణ సుబ్రహ్మణ్యేశ్వరుడు – కోటి దీపోత్సవములో పాల్గొంటే కాలసర్ప దోష నివృత్తి



**కమలాపురం, మేజర్‌న్యూస్:** కృత్తికా నక్షత్ర యుక్త కార్తీక మాసంలో నిత్య కళ్యాణ దేవతామూర్తులుగా వెలుగుతున్న శ్రీ మహాలక్ష్మీ మోక్ష నారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన ద్వికంధర షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆరవ తేదీ గురువారం నాడు కోటి మహాదీప ఉత్సవం అత్యంత వైభవంగా జరగనుంది, కమలాపురం మండలం శ్రీరామాపురం మహా పుణ్యక్షేత్రంలో వెలిసిన నిత్య కళ్యాణ దేవతామూర్తులు శ్రీ మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారు, భక్తుల కోరిన కోరికలు తీరుస్తూ భక్తాదుల పాలిట కొంగు బంగారంగా నిలుస్తున్నారు. కార్తీక మాసంలో కార్తికేయుడుగా పిలవబడే సుబ్రహ్మణ్యేశ్వర స్వామి తన విశ్వరూపమైన కార్తికేయ రూపంలో ఆలయంలో కొలువై ఉండడం ఒక విశిష్ట ప్రత్యేకత.సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో పాశహస్తుడిగా నెమలి మీద ఆసీనుడై కాలసర్పాన్ని నెమలి చేత బంధించబడి ఉన్నటువంటి మూర్తిగా ఉండడం ఈ ఆలయం మరో ప్రత్యేకత. అంతేగాక షణ్ముఖుడిగా ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి మధ్యలో రెండు కంటాలు కలిసి ఉండడంతో ఇటువంటి రూపంలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారు విశిష్టమైనటువంటి మహిమ చూపుతాడని భక్తాదుల నమ్మకం. అంతేగాక కార్తీకమాసం మహా విష్ణువుకు కూడా చాలా ప్రీతికరమైనటువంటి మాసం కావడంతో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పక్కనే మహావిష్ణువు ఈ ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా మోక్షావతారంలో వెలిసి ఉండడంతో ఈ ఆలయంలోని దేవతా మూర్తులను కార్తీక మాసం కృత్తికా నక్షత్ర శుభ ఘడియలలో దర్శిస్తే విశేషమైన శుభ ఫలితాలు పొందుతారని విజ్ఞులు వెల్లడిస్తున్నారు.గురువారం ఉదయం సర్ప శాంతి కాలసర్ప దోష నివృత్తి హెూమం అంగారక రాహు కేతు గ్రహ అర్చనలు హెూమాలు తదితర పూజా సేవలు నిర్వహించనున్నారు. సాయంత్రం ఐదు గంటలకు వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని మయూర వాహనం పై ఆలయ మాడవీధులలో ఊరేగింపు నిర్వహించనున్నారు. వేద పండితుల మంత్రోచ్చారణవల పూజలతో దీప లక్ష్మి పూజ నిర్వహించి కోటి మహాదీపోత్సవాన్ని వెలిగించనున్నారు అనంతరం జ్వాలాతోరణం కార్యక్రమం కూడా కనుల పండువు గా నిర్వహిస్తారు .కృత్తికా నక్షత్రంతో కూడుకున్న కార్తీకమాసం విశిష్టమైనటువంటి ఫలితాలు ఇస్తుందన్న విశ్వాసం నమ్మకంతో విశేష సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేస్తుంటారు .ఆలయానికి విచ్చేసే భక్తులందరికీ ఆలయ ప్రధాన సేవకులు పుణ్యభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో భక్తాదులందరికీ అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజా ఉద్యమం

### 26వ వార్డులో కోటి సంతకాల కార్యక్రమం



**పులివెందుల, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ చేపట్టిన ప్రజా ఉద్యమం ఊపందుకుంది. కోటి సంతకాల సేకరణ శర వేగంగా సాగుతోందని 26 వ వార్డ్ కౌన్సిలర్ లక్ష్మీ ప్రసన్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో 26 వ వార్డులో కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న అధ్యక్షతన ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ కౌన్సిలర్ లక్ష్మీ ప్రసన్న పద్మనాభ రెడ్డిలు ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ప్రజా ఉద్యమం కోసం కోటి సంతకాల సేకరణకు కార్యాచరణ చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 17 కాలేజీలు కట్టడం జరిగిందన్నారు. అందులో ఐదు కాలేజీలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. మెడికల్ కాలేజీలకు వచ్చిన 50 సీట్లను కూటమి ప్రభుత్వం వెనక్కి పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేయడం జరుగుతుందని వారన్నారు.కూటమి ప్రభుత్వం అరాచక పాలన, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేస్తున్నారన్నారు. నవంబర్ 11వ తేదీ నిర్వహించబోయే ప్రజా ఉద్యమం ర్యాలీలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నాని జస్వంత్ రవి, హిమంబి, వార్డు ప్రజలు, తదితర వైకాపా నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూసార. పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలి

### మండల వ్యవసాయ అధికారి ఎం.సరస్వతి




**కమలాపురం, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని టీ చదిపిరాళ్ల, రామచంద్రపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి ఎం.సరస్వతి మాట్లాడుతూ,రైతులకు వ్యవసాయ రంగానికి సంబంధించిన స్కీములను వివరించినారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను వాడాలని నత్రజని ఎరులను తగ్గించి వాడాలని తెలియజేశారు. రబీలో సాగు చేసే పంటలలో ప్రధానంగా శనగ, మినుము అధికంగా సాగు చేస్తారని రైతులు తెలుపగా, అపరాల పంటల యొక్క సాగు లో తీసుకోవలసిన జాగ్రత్తలను, ఎరువుల యాజమాన్యం, సస్యరక్షణ చర్యలను వివరించినారు. అపరాల పంటలలో విత్తన శుద్ధి చాలా ప్రాముఖ్యమని తప్పకుండా విత్తన శుద్ధిని పాటించాలని తెలియజేశారు. జీవ నియంత్రణ కారకమైన ట్రైకోడెర్మా విరిడిని విత్తన శుద్ధికి 10గ్రా ఒక కేజీ విత్తనానికి, లేదా ప్రకృతి సాగు పద్ధతిలో బీజామృతం ద్వారా విత్తనశుద్ధిని పాటించవచ్చని లేదా రసాయనిక పద్ధతిలో టేబుకెనజోల్ 1గ్రా ఒక కేజీ విత్తనానికి లేదా విటావాక్స్ పవర్ ఒకటి పాయింట్ ఐదు గ్రాములు ఒక కేజీ విత్తనానికి వాడవచ్చని తెలిపారు. జిప్సం ప్రతి రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉందని కావలసిన రైతులు 50 కేజీల బ్యాగు 180 రూపాయల చొప్పున సబ్సిడీ పోను పొందవచ్చని తెలియజేశారు. చౌడును తగ్గించుటకు జిప్సం బాగా ఉపయోగపడుతుందని కావున చౌడభూములలో తప్పనిసరిగా జిప్సం ఒక ఎకరాకి 200 కేజీల చొప్పున వాడవచ్చని తెలియజేశారు. సూక్ష్మ ధాతు లోప నివారణకు సేంద్రీయ ఎరువులను, పచ్చి రొట్ట ఎరువులను, పి ఎం డి ఎస్ విత్తనాలను వాడాలని తెలిపారు. తగినంత మోతాదులో ఎరువులను వాడినట్లయితే చీడపీడల సమస్యలను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. మినుము పంట సాగు చేసే రైతులు తప్పనిసరిగా ఎకరాకు 20 జిగురు అట్టలను వాడినట్లయితే రసం పీల్చే పురుగుల ఉధృతిని తగ్గించవచ్చని తెలిపారు. వేప నూనె, ఒక హెక్టార్ కి 500 రూపాయల రాయితీతోను, హెక్సాకనజోల్, ప్రాపి కెనజోల్, 250 ఎంఎల్, 50శాతం రాయితీతోను, రైతు సేవా కేంద్రంలో ఉన్నాయని కావలసిన రైతులు రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో మినుము పంటను పరిశీలించినారు. అధిక వర్షాల కారణంగా పొలంలో ఉన్న నీటిని తొలగించి, ఆకుతినే లార్వాలను పరిశీలించినట్లయితే ఇమమేక్టిన్ బెంజోయేట్ 80 ఎం ఎల్,ఒక ఎకరాకు మరియు తెగుళ్ల నివారణకు సాఫ్ 400 గ్రాములు వీటితోపాటు 19.19.19 ఒక కేజీ ఒక ఎకరా పొలంలో పిచ్చికారి చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఇన్చార్జ్ నాగభూషణం రెడ్డి , ఉద్యానవన అధికారి రెడ్డప్ప, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, లతాకుమారి సోనీస్వరూప, ఇందుకుమారి,గ్రామవ్యవసాయసహాయకుడు సునీల్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల కార్యక్రమాలకు విశేష స్పందన

**భావితరాల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తే సహించేది లేదంటున్న యువత వివరాలను ఎంపీ అవినాష్ రెడ్డికి వివరించిన శ్రీకాంత్ రెడ్డి**



**పులివెందుల, మేజర్‌న్యూస్:** రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సింహాద్రిపురం మండల పరిధిలో కోటి సంతకాల కార్యక్రమాలకు ప్రజల నుండి విశేష స్పందన లభించినదని, భావితరాల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే విధంగా కూటమి ప్రభుత్వం తీసుకుంటున్నటువంటి చర్యలను యువత సహించడం భావన కోటి సంతకాల కార్యక్రమాలలో ప్రస్ఫుటమైనదని జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డికి సింహాద్రిపురం మండల వైకాపా అధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి వివరించారు. మంగళవారం పులివెందుల్లోని ఎంపీ అవినాష్ రెడ్డి స్వగృహం నందు సింహాద్రిపురం మండల నాయకులతో ఎంపీ అవినాష్ రెడ్డిని శ్రీకాంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సింహాద్రిపురం మండల పరిధిలో పార్టీ కార్యక్రమాలపై వివరిస్తూ పేద వైద్య విద్యార్థుల భవిష్యత్తు కోసం మరియు జిల్లా పరిధిలో పేద ప్రజల వైద్యం కోసం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హయాంలో 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి ఉపక్రమించి కొన్నింటిని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చి మరిన్ని నిర్మాణ దశలో ఉండగా నూతన ప్రభుత్వం ఏర్పడి జగన్మోహన్ రెడ్డి సంకల్పానికి తిలోదకాలు ఇస్తూ మెడికల్ కాలేజీ లను ప్రైవేటుపరం చేసేందుకు కూటమి ప్రభుత్వ ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు పార్టీ ఆధ్వర్యంలో చేపట్టినటువంటి కోటి సంతకాల కార్యక్రమాలకు మండల పరిధిలోని రావుల కొలువు సుంకేసుల బలపనూరు కోరగుంటపల్లి మరియు సింహాద్రిపురం గ్రామ పరిధిలో సంతకాల ద్వారా ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలు తెలియజేశారని ఇదే రీతిలో రాష్ట్రవ్యాప్తంగా తమ నిరసనను తెలియజేసి కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై పునరాలోచించే విధంగా ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో హృషీ కేశవరెడ్డి, సింహాద్రిపురం మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు నైపుణ్య పోటీలు

**ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేత**



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఎలక్ట్రానిక్స్ విభాగానికి సంబంధించి మంగళవారం నైపుణ్య ప్రదర్శన పోటీలు నిర్వహించారు. పాఠశాలకు చెందిన 9,10వ తరగతులు విద్యార్థిని విద్యార్థులు ఎలక్ట్రానిక్స్ ప్రాజెక్ట్ నమూనాలను, వాటి పనితీరు, వాటి ఉపయోగాలను విధి భాగాలను ప్రదర్శించి ఉపాధ్యాయుల మన్ననలను పొందారు. అంతేగాక ఈ పోటీలలో ప్రతిభ కనబరచిన పలు విద్యార్థులకు పాఠశాల ఎఫ్ఎసి ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్స్ వృత్తి విద్య శిక్షకుడు శ్రీనివాసులు పాఠశాల ఎఫ్ఎసి హెచ్ఎం ఇబ్రహీం, జయరాములు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వృద్ధుడికి రక్తదానం - ప్రాణాలను కాపాడిన సహస్ర ఫౌండేషన్



కడప, మేజర్‌న్యూస్: కడప నగరానికి చెందిన మునికృష్ణయ్య (వయస్సు 73) బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా హోలిస్టిక్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా ఆయనకు తక్షణం "ఓ " పాజిటివ్ రక్తం అవసరమని వైద్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఆయన బంధువులు సహస్ర ఫౌండేషన్ అధ్యక్షుడు నాగమల్లారెడ్డిని సంప్రదించారు. సమాచారం తెలుసుకున్న నాగ మల్లారెడ్డి వెంటనే చింతకొమ్మదిన్నె మండలం లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన భరత్ కుమార్‌ను సంప్రదించగా, ఆయన స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బృహద్ బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం చేశారు. క్లిష్ట సమయంలో సహాయం చేసి ప్రాణాలను కాపాడినందుకు మునికృష్ణయ్య కుటుంబ సభ్యులు సహస్ర ఫౌండేషన్ అధ్యక్షుడు నాగ మల్లారెడ్డి గారికి, భరత్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# పంట కాలువలను పట్టించుకోని అధికారులు

**వందల ఎకరాల ఆయకట్టు బీడు భూములుగా మారిన వైనం**



**కలసపాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని పుల్లారెడ్డి పల్లి గ్రామం క్రింద 100ల ఎకరాలు సాగు చేసే పంట పొలాలు ఉన్నాయి. అయితే గత 3 సంవత్సరాల నుంచి రాచ్చేచెరువు క్రింద పంటలు బీడు భూములు గా ఉన్నాయని పంటపొలాలు బీడు భూముల లెక్క ఉన్నాయని పంటలు పండి చుకో లేకపోతున్నామని కలసపాడు మండలం నందలి పుల్లారేడ్డిపల్లే గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలు రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు సంవత్సరాల కాలంలో పంటలు సాగు చేసే అవకాశం లేక అల్లాడుతున్న రైతన్నలు ఈ పొలాలు పంటలను పండిచాల%శీ%టే చెన్నుపల్లి రాచెరువు నుంచి నీరు ఈ పొలాలకు రావాలి. అయితే చెన్నుపల్లి చెరువు లో నీరు పుష్కలం గా ఉన్నా కూడా ఈ పంట పొలాలకు సాగునీరు అందించలేక పోతున్నారు. కారణం ఏమి అనగా పుల్లారెడ్డి పల్లి ఆయకట్టు జమ్మిగండి నుంచి దొంగండి (రామచంద్ర రెడ్డి కాలువ) పొలాల వరకు పంట కాలువ ఉన్నది. అయితే ఆ కాలువలు పూడి పోవడం మరియు కంప చెట్లు మొలవడం ఏపు గా పెరగడం వలన కాలువలన్నికంప చెట్లతో నిండినందు వల్ల కాలువల లొచెట్లూ పూర్తిగా అక్రమించుకోవడం జరిగినది. ఈ సమస్య వల్ల సాగు చేసే పంట పొలాలకు నీరుని అందించలేక పోతున్నారు. అని ప్రజలు వాపోతున్నారు అధికారులు పుల్లారెడ్డి పల్లి ఆయకట్టు జమ్మిగండి నుంచి దొంగండి (రామచంద్ర రెడ్డి కాలువ) పొలాల వరకు కాలువలోని పూడికను మరియు కంప చెట్లను తొలగిస్తే సమస్య పూర్తి అవుతుందని ఆశిస్తున్నారు. అలాగే ఈ సమస్యను త్వరగా పరిష్కరిస్తారని కోరు కుంటున్నారు. గత సంవత్సరంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వార పంట కాలువలను సరిచేసి వ్యవసాయ పొలాలకు నీటి సౌకర్యం కల్పించాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఏ.పీ.వో. కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. రైతులు సమస్యలు తెచ్చేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులను కోరినప్పటికీ వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానిక రైతు నాయబ్ రసూల్ ఆరోపించారు.ముఖ్యంగా ఇది ఏ ఒక్కరి సమస్యనో కాదు చాలా మంది ప్రజల జీవితాలతో ముడి పడి ఉంది.ఈ సమస్య వల్ల పుల్లారెడ్డి పల్లి, కలసపాడు మరియు ముసల్ రెడ్డి పల్లి గ్రామాలలోని ప్రజలకు జీవనో పాధి మరియు అందరికీ కూడా పనులు లభిస్తాయని ప్రభుత్వ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని రైతుల జీవనాధార మైన వంట కాలువలను పరిశీలించి భూములకు నీటి సరఫరా చేయడం కోసం ప్రభుత్వ అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని రైతు నాయిబ్ రసూల్ మరియు స్థానిక ప్రజలు రైతులు ఆవేదన చేశారు.

# ఆశాలకు వెంటనే రెగ్యులర్ చేసి కనీస వేతనం రూ.26,000 పెంచాలి

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్.భైరవ ప్రసాద్**



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు పీహెచ్‌సి సెంటర్ ఆవరణలో సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని అఖిలభారత సిఐటియు మహాసభలు విశాఖలో పెద్ద ఎత్తున జరుగుతున్నాయని ఆశ వర్కర్లకు ఈసమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్.బైరప్రసాదం పిలుపునివ్వడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్.భైరవ ప్రసాద్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు పని భారం ఎక్కువగా పెడుతున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వంఅనీ, 24 రిజిస్టర్‌లతో సతమవుతవుతున్న ఆశలకు మరింత పనిభారం పెంచుతూ ఉందన్నారు టీబీ, క్షయా, క్యాన్సర్, దగ్గు, జలుబు, ఎయిడ్స్,ఇంకా తదితర జబ్బులు ఉన్నటువంటి ప్రతి వ్యక్తి గళ్ళను ఆశ వర్కర్లే ప్రత్యక్షంగా తీసుకొని పోయి ల్యాబ్‌కు చేరవేయాలని అక్కడి నుంచి మరల రిపోర్టు తేవాలనీ ఈటీబిగళ్ళ పరీక్ష ఎల్ ఎం హెచ్ ఓ ఓపెన్ చేసుకొని పరీక్ష చేసుకోవాలని ఉండిన టీబి గల్ల పరీక్షను ఆశ వర్కర్ల చేత చేపియడము చాలా దుర్మార్గమని వారు అన్నారు ఉదయం 9 గంటలకే పీహెచ్సీలో ఉండాలని కొంచెం లేట్ అయినా తిరిగి మరుసటి రోజు డ్యూటీకి తీసుకోమని హాస్పిటల్‌లో ఉన్నటువంటి సూపర్వైజర్లు వారిని భయంకరమైన మనో వ్యాధికి గురి చేయడం చాలా బాధాకరమని వారన్నారు హాస్పిటల్లో ఏఎన్ని టార్గెట్ కోసం అంటే కొత్త గర్భవతులను పెంచాలి అనే దానిపైన ఏఎన్‌ఎంలు ఆశ వర్కర్లకు ప్రెషర్ చేయడం చాలా విడ్డూరంగా ఉందన్నారు ఆశ వర్కర్లు 30 రోజులు వర్క్ చేసిన ఒక్కరోజు ఆశ వర్కర్ సెలవు తీసుకున్న జీతం కట్ చేస్తారు అని వారు చాలా బాధపడ్డారని వారు ఆవేదన చెందారు టీబీ గల్ల పరీక్షలు ఆశా వర్కర్లకి ప్రాణాంతకంగా ఉన్నాయని వారన్నారు వెంటనే గల్ల పరీక్షలు ఏఎన్ఎంల ద్వారా చేపించి ఎల్ఎంహెచ్వో వాళ్ల బాధ్యతను గుర్తు చేయాలని వారు అన్నారు. ""క్షయ "వ్యాధి సర్వే చేసిన కాని ఇంతవరకు ఎక్కడ కూడా డబ్బులు పడలేదన్నారు ఆశావర్కర్లు ఏఎన్ఎం లు సొంత పనులు చేయకుంటే వారం రోజులుగానీ, పది రోజులుగానీ జీతాలు కట్ చేస్తావున్నారనీవారన్నారు ఇలాంటి ఏఎన్ఎంలను జిల్లావ్యాప్తంగా పరిశీలిం చి వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు ఈరోజు ఆశ వర్కర్లు ప్రాణం తెగించి కరోనాలో పని చేసినటువంటి దేవతామూర్తులని వారన్నారు. ఇలాంటి వారికి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని వారు అన్నారు ఆశా వర్కర్లకు వారాంతపు సెలవులు కల్పించాలని అన్నారు. ఆశా వర్కర్లు సెలవు పెడితే జీతం కట్ అని బెదిరించడం సబబు కాదన్నారు. ఈ సందర్భంగా కలసపాడు ఆశ వర్కర్ల మండల కార్యదర్శి రాజీ సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు విజయమ్మ మాట్లాడుతూ...ఆశ వర్కర్లకు మెడికల్ లీవులు కల్పించాలి వారికి రిటైర్డ్ బెనిఫిట్స్ కల్పించాలి పింఛన్ సౌకర్యం కల్పించాలని ఈఎస్ఐ,పిఎఫ్ కల్పించాలి అని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మరళ ఒక పెద్ద ఎత్తున విజయవాడ అలంకార్ సెంటర్ దద్దరిలేటట్టు ధర్నాకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు 18వ సిఐటి అఖిలభారత మహాసభలు విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుంచి 2026జనవరి 4 వరకు జరిగే మహాసభలకు పెద్ద ఎత్తున ఆశ వర్కర్లు జిల్లా వ్యాప్తంగా కదిలి రావాలని వారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు విజయమ్మ,ఆశ వర్కర్లు జిల్లా,కలసపాడు మండల కార్యదర్శి రాజీ, మహబూబ్ జానీ చౌదమ్మ, సుమతి,లక్ష్మీదేవి పద్మావతి ప్రమీల రోశమ్మ ప్రభావతి సునీత శిరీషమ్మ బాలగురమ్మ మాబున్నీ మండల పరిధిలోని ఆశాలందరూ పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాన్ని తలపిస్తున్న సంతకాల సేకరణ

**ప్రతి పల్లెల్లో, గడపలో స్వచ్ఛంద సంతకాల సేకరణ**



**వేంపల్లె మేజర్‌న్యూస్:** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపి అధిష్టానం తలపెట్టిన సంతకాల సేకరణ, ప్రజా ఉద్యమాన్ని తలపిస్తుంది. మంగళవారం మండలంలోని ప్రతి పల్లెల్లో, ప్రతి గడపలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి టిడిపి కూటమి వ్యతిరేక విధానాన్ని తమ సంతకాల ద్వారా వ్యక్త పరుస్తున్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా, పేద విద్యార్థుల భవిష్యత్ కీ భరోసా కల్పించే దిశగా మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అధునాతన హంగులు, సకల సౌకర్యాలతో మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తే, అధికారంలోకి వచ్చిన 17 నెలలకే టీడీపీ కూటమి ట్రిపుల్ పి విధానాన్ని ప్రవేశపెట్టి, ఆ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసేందుకు జీఓ 590ని జారీ చేసిందని వైకాపా నేతలు, శ్రేణులు ధ్వజమెత్తారు. ఆ జీఓ ని వెంటనే రద్దు చేసి, ప్రైవేట్ పరం చేసే నిర్ణయాన్ని విరమించుకోవాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి రవికుమార్ రెడ్డి, నాయకులు సోమేశ్వర్ రెడ్డి, పద్మనాభరెడ్డి, రామకృష్ణారెడ్డి, దయానంద్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, మనోహర్ రెడ్డి, బుక్కే శ్రీను, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా తదితర స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు రాజీవ్ పార్క్‌లో కార్తీక మహోత్సవ వేడుకలు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఈ కార్తీక మాసాన్ని ప్రకృతి ఒడిలో జరుపుకుందామని జిల్లా అటవీ అధికారి వినీత్ కుమార్ ఒక ప్రకటనలో ప్రజలకు పిలుపునిచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అటవీ శాఖ సూచనల మేరకు నేడు కార్తీక పౌర్ణమి మహోత్సవాన్ని స్థానిక యర్రగుంట్ల రోడ్డు లోని రాజీవ్ గాంధీ నేషనల్ పార్క్ నందు ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. కావున ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

## విద్యా విప్లవానికి మార్గదర్శి - కందుల శివానందరెడ్డి

### ప్రతి సంవత్సరం 10 లక్షల స్కాలర్‌షిప్‌లు పేద విద్యార్థులకు
### 45 ఏళ్ల విద్యా వారసత్వానికి ఘన నివాళులు



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** విద్యా, సేవ ద్వారా వేలాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన మహానుభావుడు కందుల శివానందరెడ్డి విద్యా రంగంలో ఆయన వేసిన పునాదులు నేటికీ వేలాది కుటుంబాలకు ఆర్థిక భద్రత, సమాజానికి దిశానిర్దేశం అందిస్తున్నాయి. ఆయన 5వ వర్ధంతి సందర్భంగా కడపలోని కేఎస్ఆర్ఎమ్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఘనంగా స్మారక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, అభిమానులు కందుల ఘాట్ వద్ద పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ప్రతి మనసులో వెలుగై నిలిచిన ఆయనకు హృదయపూర్వక స్మరణ. "సేవే ఆయన శ్వాస, విద్యే ఆయన ఆశ" అని పలువురు భావోద్వేగంతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కందుల విద్యా సంస్థ అధినేత డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ అందరి మనసుల్లో నిలిచిన మహానుభావుడు కందుల శివానంద రెడ్డి గారి, గత 45 సంవత్సరాలుగా వేలాది మంది విద్యార్థులను ఇంజినీర్లుగా తీర్చిదిద్దారు. వారి లో అనేక మంది నేడు దేశ, విదేశాల్లో విశిష్ట స్థానం సంపాదించారు. విద్యారంగ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన ఆయన స్ఫూర్తితో, ప్రతి సంవత్సరం ఆయన వర్ధంతి సందర్భంగా రూ. 10 లక్షల విలువైన స్కాలర్‌షిప్‌లు అదనంగా, పేద విద్యార్థులకు లక్షల రూపాయల ఫ్రీషిప్‌లు కూడా మంజూరు చేస్తూ , అర్హులైన విద్యార్థులకు అందజేయడం జరుగుతోంది. ఆయన స్మార్కర్థం కందుల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కడప రిమ్స్ ఆసుపత్రిలో ప్రతి మంగళ, శుక్రవారాల్లో నిరంతర అన్నదానం కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు 50,000 మందికి పైగా ఆహారం అందించాం" అని తెలిపారు. "ఆయన జీవితం సేవకు ప్రతిరూపం, సమానత్వానికి నిదర్శనం,అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ టి. నాగేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ "ఆయన కేవలం విద్యా దాత మాత్రమే కాదు, సమాజానికి దారి చూపిన మార్గదర్శి. క్రీయాశీలక రాజకీయాలు ఆయన సొంతంబీ క్షమాగుణం ఆయన స్వభావం అన్నారు. ఆయన ఆశయాలను నేటి తరానికి అందిస్తూ విద్యార్థులకు ఉన్నత విద్య అందిస్తున్న వారి వరసులుచైర్మన్ కందుల మదన్ మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ చంద్ర ఓబుల్ రెడ్డి అని ప్రశంసించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, ఐ క్యాంపు నిర్వహించారు. డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి స్వయంగా రక్తదానం చేసి శిబిరాన్ని ప్రారంభించారు. దాదాపు రెండు వందల మంది విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుకలో దిద్దిన అ..ఆ..లు పుస్తకావిష్కరణ

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** విశ్రాంత తెలుగు పండితులు విద్వాన్ ఎస్ సుబ్బరాయుడు రచించిన ఇసుకలో దిద్దిన అ..ఆ..లు అనే పుస్తకాన్ని వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 9 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు కడప సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం బ్రౌన్ శాస్త్రి సమావేశ మందిరంలో ఆవిష్కరిస్తున్నట్లు రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా యోగివేమన విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు, కవి ఆచార్య ఎన్ ఈశ్వరరెడ్డి, పుస్తక సమీక్షకులుగా సి పి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి, ఇంటాక్ కడప చాప్టర్ కన్వీనర్,కేంద్ర ఇంటాక్ పాలకమండలి సభ్యులు లయన్ కె చిన్నపరెడ్డి, రచయిత,చరిత్ర పరిశోధకులు మొగిలిచెండు సురేష్, గౌరవ అతిథులుగా విశ్రాంత ప్రభుత్వ ఇంజనీర్, ఆధ్యాత్మికవేత్త డి వెంకటరెడ్డి, విశ్రాంత బిఎస్ఎన్ఎల్ అధికారి జి వెంకటేష్, ఆత్మీయ అతిథులుగా పెన్షనర్స్ అధ్యక్షులు కే దేవదానం, పెన్షనర్స్ సలహాదారులు ఎస్ కృష్ణయ్య విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు కే రాజారెడ్డి విచ్చేయనున్నారని, ఎస్ గుర్రప్ప, ఎస్ ఈశ్వరయ్య, ఎస్ సుబ్రహ్మణ్యం సభా సమన్వయం చేస్తారని, సాహితీ మిత్రులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# కమ్యూనిస్టులను చులకనగా మాట్లాడటం తగదు

### 8 వ తేదీన లింగమూర్తి మొదటి వర్ధంతి - మెడికల్ కాలేజీలను ప్రైవేట్ వారికి కట్టబెట్టడం దుర్మార్గం.
### ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** కడప జిల్లా టిడిపి అధ్యక్షులు కమ్యూనిస్టులను హేళనగా, చులకనగా మాట్లాడటం తగదని, దేశ ప్రజల ప్రయోజనాల కోసం కమ్యూనిస్టులు పోరాడి సాధించిన పటిమను గుర్తుంచుకోవాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి గుర్తు చేశారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, తెలుగుదేశం, వైయస్సార్ సిపి, తదితర పార్టీలు ప్రజల కోసం పనిచేయాల్సిన అనివార్య పరిస్థితిని కల్పించినది కమ్యూనిస్టులేనన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. ఈరోజు దేశంలో పేద ప్రజలకు గూడు కూడు కల్పించినది, ఉపాధి హామీ పనిని, సమాచార హక్కు చట్టాన్ని తీసుకొచ్చినది కమ్యూనిస్టు లేనన్నారు, స్వతంత్ర పూర్వం మొదలుకొని నేటి వరకు ప్రజల పక్షాన నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులేనని ప్రపంచమంతా గుర్తిస్తున్నదన్నారు. అలాంటి కమ్యూనిస్టులను అధికారం బలంతో తక్కువగా చూడటం, హేలనగా మాట్లాడటం సరైన పద్ధతి కాదని హితువు పలికారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా కురిసిన వర్షాలకు అన్ని డ్యాములలో నీరు పుష్కరంగా చేరిందని, ఆ నీటిని పొలాలకు అందించడంలో పాలక ప్రభుత్వాల పనితీరు బాగాలేదని, నేటికీ ప్రధాన కాలువలు, పిల్ల కాలువలు పూర్తి చేయకపోవడం వల్లనే నీరు మొత్తం డ్యాములలో ఇంకిపోయే పరిస్థితి నెలకొందని కాలువలను ఏర్పాటు చేసి పంటలకు నీరు అందించాలని కోరారు. మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయడం తగదని, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వారికి అప్పనంగా దోచిపెట్టె ఆలోచనను ఉపసంహరించుకోవాలని, టి సుబ్బరామిరెడ్డి లాంటి వారికి వేలకోట్ల రూపాయలను మాఫీ చేసిన ప్రభుత్వాలు మెడికల్ కాలేజీలను నిర్మించలేక ప్రైవేట్ వారికి అప్పజెప్పడాన్ని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తున్నది అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి పరిశ్రమలను నెలకొల్పాలని, కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను పూర్తి చేయాలని ఆయన కోరారు. రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ లింగమూర్తి మొదటి వర్ధంతి సభ ఈనెల 8వ తేదీన ప్రెస్ క్లబ్ నందు నిర్వహిస్తున్నామని ఈ సభకు లింగమూర్తితో పరిచయం ఉన్న ప్రతి ఒక్కరు పార్టీలకు అతీతంగా పాల్గొని లింగమూర్తి ఆశయాల కోసం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ- పేద విద్యార్థుల కలలకు గండి

### వేములలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



**వేముల మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటికరణం చేసి పేద విద్యార్థుల కలలకు గండి కొట్టేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైందని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ వజ్ర భాస్కర్ రెడ్డి, వేముల మండల వైకాపా కన్వీనర్ నాగేళ్ళ సాంబశివరెడ్డి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకటబయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ, మాజీ పీసీబీ సభ్యులు మరక శివకృష్ణరెడ్డి పేర్కొన్నారు. వేముల మండలంలోని వేముల గ్రామపంచాయతీ పరిధిలోని వేముల, బచ్చయ్యగారిపల్లి, శేషన్నగారిపల్లి గ్రామాలలో మంగళవారం సాయంకాలం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "కోటి సంతకాల సేకరణ" కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ వజ్ర భాస్కర్ రెడ్డి,వేముల మండల వైకాపా కన్వీనర్ నాగేళ్ళ సాంబశివరెడ్డి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకటబయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,మాజీ పీసీబీ సభ్యులు మరక శివకృష్ణరెడ్డి లు ప్రారంభించారు.ముందుగా వేముల లో రచ్చబండ కార్యక్రమం చేపట్టారు. వైకాపా నాయకులు స్థానిక ప్రజలతో కలిసి ప్రభుత్వ మెడికల్ కళాశాలల వల్ల యువతకు లభించే అవకాశాలు,వైద్య సదుపాయాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ..రాష్ట్రంలోని వైద్య,విద్య రంగం ప్రైవేట్ పరం చేయాలనే ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వం పీ4 విధానంలో ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలని చూస్తోందన్నారు,ఇందుకు వ్యతిరేకం గా సంతకాల సేకరణ చేపట్టాం అని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలో 5 మెడికల్ కళాశాలలను ప్రారంభించి వైద్య విద్య,వైద్యం సామాన్యులకు చేరేలా చేస్తే,కూటమి ప్రభుత్వం పేదప్రజలకు వాటిని అందకుండా ప్రైవేట్ వ్యవస్థలకు చెంత చేర్చేందుకు చూస్తుందని తెలిపారు.అయితే ఈ దారుణాన్ని అరికట్టేందుకు వైకాపా అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న పోరాటానికి గ్రామంలోని ప్రతి ఒక్కరు కూడా మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మద్దతు తెలపాలని వారు కోరారు.ముందుగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ వజ్ర భాస్కర్ రెడ్డి,వేముల మండల వైకాపా కన్వీనర్ నాగేళ్ళ సాంబశివరెడ్డి, వేముల జడ్పీటీసీ కోకటం వెంకటబయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,మాజీ పీసీబీ సభ్యులు మరక శివకృష్ణరెడ్డి లను సుభాష్ రెడ్డి,రమేష్ రెడ్డి ఆధ్వర్యం లో ఘనంగా సన్మానించారు.అనంతరం ప్రతి ఇంటికి తిరుగుతూ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకం గా సంతకాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్ రెడ్డి,నరసింహా రెడ్డి, శివశంకర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మండి మాపేరా,ఎంపీటీసీ రామచంద్ర రెడ్డి, వెంకటరామిరెడ్డి,భాస్కర్ రెడ్డి,మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి, లక్ష్మీరెడ్డి, హ,పేర్ల రామ సుబ్బారెడ్డి, బస్ సుబ్బారెడ్డి,పోరెడ్డి సుబ్బారెడ్డి,పోరెడ్డి చిన్న సుబ్బారెడ్డి,రమేష్ రెడ్డి,సుభాష్ రెడ్డి,విజయ భాస్కర్ రెడ్డి,వాసుదేవ రెడ్డి,బాలయ్య,శ్రీదర్,సుదీర్, ముస్కిన్ వల్లి, నాగభూషణం, సూర్యుడు, రాఘవరెడ్డి, నారాయణ స్వామి, వెంకటరమిరెడ్డి, సదాశివరెడ్డి, సోహైల్, మున్నీరు, శివారెడ్డి, నాగప్ప, సహదేవ, జర్మీయ,రాజన్న, ,యువజన విభాగం కార్యనిర్వాహక సభ్యులు చల్లా సునీల్ కుమార్, పల్లె రామాంజనేయ రెడ్డి,రమణ రెడ్డి,బయన్న,దివ్యాంగుల నియోజక వర్గ అధ్యక్షులు భాస్కర్,నాభిరసూల్, ఇమామ్ బాషా,హరి,నాగేష్,ఓబులేష్,వెంకట స్వామి, హనుమంత నాయుడు, రాజా,రాఘవ, వైకాపా నాయకులు కార్యకర్తలు మరియు గ్రామాల ప్రజలు,యువత పాల్గొన్నారు.

## మంగనపల్లె పంట పొలాలకు వెళ్లేందుకు బ్రిడ్జి నిర్మించాలి

### వెయ్యి ఎకరాల పంట పొలాలలో పంటలు కోల్పోతున్న రైతులు
### ఆగ్రహం వ్యక్తం చేసిన సిపిఐ



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలం మంగనపల్లె గ్రామం నుండి పంట పొలాలకు వెళ్లేందుకు రైతులు సొంత ఖర్చులతో కల్వర్టు ఏర్పాటు చేసుకుంటే, పోరుమామిళ్ల పెద్ద చెరువు నుండి నీళ్లు వదిలినప్పుడల్లా పైపులు, మట్టి గ్రావెల్ కొట్టుకొనిపోవడం, రైతులు నరకాన్ని చూస్తున్నారని తెలుగు గంగ కాలువకు నూతన బ్రిడ్జి నిర్మించాలని సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ , సిపిఐ బృందం అధికారులకు, పాలక ప్రభుత్వానికి విన్నవించారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ పోరుమామిళ్ల మండలంలోని మంగనపల్లె గ్రామంలో నిత్యం పొలంలో పంటలు పెడితే తప్ప వేరే పని తెలియని రైతన్నలకు కష్టాలు ఎదురవుతున్నాయన్నారు.ప్రతి సంవత్సరం కాలువకు అవతల భాగంలో ఉన్న పంట పొలాలకు పండిన పంటను ఇంటికి తీసుకురావాలన్న, పొలాలలోకి ఎరువులు, పురుగుల మందులు, కూలీలు, పశువులు, మూగజీవాలు, రైతులు ఎవరు వెళ్లాలన్న తెలుగు గంగ కాలువ దాటుకొని అవతలికి వెళితే తప్ప ఏ ఒక్క ఎకరా పంట కూడా వర్షం వచ్చి, కాలవకు నీళ్లు వదిలితే తెచ్చుకోలేని పరిస్థితి నెలకొన్నది. గతంలో ఉన్న పాలక ప్రభుత్వాలకు తెలియజేసినప్పటికీ ఎలాంటి స్పందన లేకుండా పోయిందని గ్రామ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా తెలుగు గంగా కాలువకు బ్రిడ్జి నిర్మించి పంట పొలాలకు, వెళ్లేందుకు దారి ఏర్పాటు అయితే గ్రామంలోని ప్రతి రైతు కుటుంబం ప్రభుత్వానికి చిరస్థాయిగా గుర్తు పెట్టుకుంటారన్నారు. ంఇప్పుడు మిరప, బెండ, బీర, సొర, టమోటా లాంటి పంటలు పొలాలకే పరిమితమై వదిలేయాల్సిన పరిస్థితి నెలకొన్నది. లేదంటే సిద్ధవరం గ్రామం పై భాగంలో బ్రిడ్జి దాటుకొని కంప చెట్లు, మోకాళ్లలోతు గుంతలు, దాటుకొని ఐదు కిలోమీటర్లు వెళ్లితే తప్ప పొలాల్లోకి వెళ్ళలేని పరిస్థితి నెలకొని ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి కేశవ, ఏరియా కార్యవర్గ సభ్యులు, జాకబ్ , ప్రసాద్, విష్ణు, గ్రామ ప్రజలు రామిరెడ్డి, సూర్య నారాయణ రెడ్డి, సుబ్బయ్య, గురయ్యా, తదితరులు పాల్గొన్నారు.